కలం నిఘా
WWW.KALAMNIGHA.COM
తెలుగు దినపత్రిక
హైదరాబాద్: మంగళవారం, 18 జూన్ 2024
సంపుటి: 14, సంచిక: 74, పేజీలు 7, వెల: 4.00
Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam



02

నేడు ప్రధానమంత్రి

## కిసాన్ సమ్మాన్ నిధుల విడుదల

17వ విడత నిధులను విడుదల చేయనున్న ప్రధాని

## 28 మంది ఐపిఎస్‌ల బదిలీ

హైదరాబాద్ ట్రాఫిక్ డీసీపీగా రాహుల్ హెగ్డే




హైదరాబాద్, జూన్17(నిఘా న్యూస్): తెలంగాణలో రెండు రోజుల కిందట భారీగా ఐఏఎస్ ల బదిలీ జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం తాజాగా రాష్ట్ర మిగతా2లో..




# బెంగాల్‌లో ఘోర రైలు ప్రమాదం

- ఆగివున్న రైలును ఢీకొన్న గూడ్స్ రైలు
- కాంచన్‌జంగా ఎక్స్‌ప్రెస్‌కు తీవ్ర ప్రమాదం
- మూడు బోగీలు ధ్వంసం..9మంది మృతి
- సహాయక చర్యలకు ఆదేశించిన సిఎం మమతా, కేంద్రమంత్రి వైష్ణవి అశ్విన్
- రైలు ప్రమాద ఘటనపై రాష్ట్రపతి, ప్రధాని దిగ్భ్రాంతి

కోల్‌కతా,జూన్17(నిఘా న్యూస్): పశ్చిమ బెంగాల్లోని రంగపనీర్ స్టేషన్ సవిరీపంలో సోమవారం ఉదయం ఘోర రైలు ప్రమాదం చోటుచేసుకుంది. ఆగి ఉన్న కాంచనజంగా ఎక్స్‌ప్రెస్ రైలును వెనుక నుంచి వేగంగా వచ్చిన గూడ్స్ రైలు ఢీకొట్టింది. దీంతో కాంచనజంగా ఎక్స్‌ప్రెస్ రైలు వెనుక మూడు బోగీలు తీవ్రంగా దెబ్బ తిన్నాయి. ఈ ప్రమాదంలో ఇప్పటి వరకు 9 మంది ప్రయాణికులు మృతి చెందగా, 60 మంది గాయపడ్డారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది. అసోంలోని సిల్చార్ నుంచి మిగతా2లో..

## వయనాడ్‌ను వదులుకున్న రాహుల్

- ఖర్గే నివాసంలో జరిగిన భేటీలో చర్చ
- రాయబరేలి నుంచి ఎంపీగా కొనసాగాలని నిర్ణయం
- వయనాడ్ నుంచి ప్రియాంక పోటీకి కాంగ్రెస్ గ్రీన్ సిగ్నల్



న్యూఢిల్లీ,జూన్17(నిఘా న్యూస్): వయనాడ్, రాయబరేలి లోక్‌సభ స్థానాల్లో గెలిచిన కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ కీలక నిర్ణయం తీసుకున్నారు. రెండు నియోజకవర్గాల్లో ఒక సీటును వదులుకోవాల్సి రావడంతో తమ కుటుంబానికి అండగా ఉన్న రాయబరేలిని రాహుల్ ఎంచుకున్నారు. వయనాడ్ సీటును వదులుకున్నారు. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే నివాసంలో సోమవారం సాయంత్రం జరిగిన సమావేశంలో ఈ కీల నిర్ణయం తీసుకున్నారు. వయనాడ్ నియోజకవర్గాన్ని రాహుల్ ఖాళీ చేయడంతో అక్కడ జరిగే ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థిగా రాహుల్ సోదరి ప్రియాంక గాంధీ వాద్రా ని పోటీలోకి దింపాలని కూడా పార్టీ అగ్రనేతలు నిర్ణయం తీసుకున్నారు. దీంతో ప్రియాంక గాంధీ ఎన్నికల రాజకీయాల్లోకి అడుగు పెట్టడం ఇదే మొదటిసారి మిగతా2లో..



# పోలవరం అస్తవ్యస్తం

## పోలవరంను సందర్శించిన సిఎం చంద్రబాబు

- రాష్ట్రానికే శాపంగా జగన్
- ప్రాజెక్టు పూర్తిపై చంద్రబాబు కీలక వ్యాఖ్యలు
- పోలవరంను సర్వనాశనం చేసిన జగన్
- రాజకీయాల్లో ఉండదగిన వ్యక్తి కాదు
- కలల ప్రాజెక్టును పూర్తిగా దెబ్బతీసారు
- వేలకోట్లు వృధా చేసిన నాటి పాలకుడు
- గట్టిగా కష్టపడితే మరో నాలుగేళ్లు పడుతుంది
- పోలవరంపై అధికారులతో సమీక్షించిన చంద్రబాబు
- పనుల తీరు పరిశీలన...అధికారులతో చర్చలు

పోలవరం,జూన్17(నిఘా న్యూస్): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టు అనేక సంక్షోభాలను ఎదుర్కొందని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. చెప్పిన విధంగానే సిఎం చంద్రబాబు పోలవరం చేరుకున్నారు. ప్రతి సోమవారం ప్రాజెక్టు పనులు పరిశీలిస్తానన్న బాబు తొలి సోమవారం పోలవరం ప్రాజెక్టును చంద్రబాబు సందర్శించారు. సోమవారం ఉదయం 11 గంటలకు ఉండవల్లిలోని తన నివాసం నుంచి బయల్దేరి ప్రాజెక్టు వద్దకు చేరుకున్నారు. పోలవరం ప్రాజెక్టు వద్దకు వస్తూ హెలికాప్టర్ నుంచి స్పిల్‌వే సహా వివిధ ప్రాంతాలను ఆయన వీక్షించారు. ప్రాజెక్టు సమీపంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్ద మిగతా2లో..

## ఫోన్ ట్యాపింగ్ కేసు మరింత వేగవంతం

టెక్నికల్ ఆధారాలను సేకరించిన దర్యాప్తు బృందం

02

కొండాపూర్ కన్వర్జేన్ ఇన్నోవేషన్ ల్యాబ్స్‌లో సోదాలు






## జమ్మూ కాశ్మీర్ బీజేపీ ఇంచార్జ్‌గా కిషన్ రెడ్డి

బీజేపీ ఎన్నికల ఇంచార్జ్‌లు, కోఇన్‌చార్జ్‌ల నియామకం

హైదరాబాద్,జూన్17(నిఘా న్యూస్): కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్‌రెడ్డి సోమవారం జమ్మూకశ్మీర్ ఎన్నికల మిగతా2లో..

## జార్ఖండ్‌లో ఎన్‌కౌంటర్.. నలుగురు మావోలు హతం



రాంచీ,జూన్17(నిఘా న్యూస్): జార్ఖండ్‌లో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. పశ్చిమ సింగ్‌భూమ్ జిల్లాలో భద్రతా దళాలు-మావోయిస్టులకు మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో ఒక మహిళ సహా నలుగురు మావోయిస్టులు మృతి చెందారు. జార్ఖండ్ రాజధాని రాంచీకి 200 కిలోమీటర్ల దూరంలోని గువా పోలీస్ స్టేషన్ పరిధిలోని లిపుంగా ప్రాంతానికి సమీపంలో ఉదయం 5 గంటలకు ఎన్‌కౌంటర్ జరిగిందని పోలీసులు తెలిపారు. కాల్పుల్లో నలుగురు మావోయిస్టులు మిగతా2లో..



## ప్రశాంతంగా బక్రీద్ ప్రార్థనలు

- భారీగా పోలీసు బందోబస్తు ఏర్పాటు
- పలుచోట్ల గోవులను అడ్డుకున్న హిందూసంఘాలు
- పాతబస్తీలో గోవులను కొనుగోలు చేసిన నేతలు

హైదరాబాద్,జూన్17(నిఘా న్యూస్): బక్రీద్ పండుగ ప్రార్థనలు ప్రశాంతంగా ముగిసాయి. ఉదయం నుంచే పోలీసులు మిగతా2లో..

## విశాఖను గంజాయి కేంద్రంగా చేసిన జగన్

- గంజాయిని ఉక్కుపాదంతో అణచివేస్తాం
- టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేస్తున్నట్లు హెూంమంత్రి ప్రకటన



విశాఖపట్నం,జూన్17(నిఘా న్యూస్): ఏపీలో విచ్చలవిడిగా పెరిగిపోయి గంజాయి వాడకం, విక్రయాలపై హెూంమంత్రి అనిత స్పందించారు. ఆంధ్రప్రదేశ్‌లో గంజాయి విచ్చలవిడిగా పెరిగిపోయిందని, మాజీ సీఎం జగన్ గంజాయిని కట్టడి చేయడానికి కనీసం ఒక్క రివ్యూ నిర్వహించలేదని మిగతా2లో..

## పార్టీకి, ప్రభుత్వానికి మధ్య వారధి మీరే



- ప్రజల సమస్యల పరిష్కారానికి పనిచేయండి
- పల్లా శ్రీనావాస్‌కు చంద్రబాబు సూచనలు

అమరావతి,జూన్17(నిఘా న్యూస్): ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ఉంటూ ప్రజల సమస్యల పరిష్కారంలో ముందుండాలని ఏపీ టీడీపీ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ యాదవ్‌కు ఆ పార్టీ జాతీయాధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు కీలక సూచనలు చేశారు. పార్టీకి ప్రభుత్వానికి మధ్య వారధి విరీరే. విరీ కష్టాన్ని చూసి రాష్ట్ర అధ్యక్షుడిగా కీలక బాధ్యతలిచ్చాం. సీనియర్ల సూచనలు, జూనియర్ల మిగతా2లో..

## హైదరాబాద్‌లో భారీ వర్షం



ఈదురుగాలులతో భారీ వృక్షం నేలమట్టం

హైదరాబాద్,జూన్17(నిఘా న్యూస్): హైదరాబాద్‌లో భారీ వర్షం కురిసింది. గత మూడురోజులుగా ఉకకపోత, ఎండలతో ఉన్నజనానికి ఊరటనిచ్చింది. సోమవారం మధ్యాహ్నం ఒక్కసారిగా ఆకాశం మేఘావృతమే భారీ వాన కురిసింది. మధ్యాహ్నం 3 గంటల తర్వాత భారీ వర్షం కురుస్తుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. గ్రేటర్ హైదరాబాద్‌లో పలు ప్రాంతాల్లో ఈదురు మిగతా2లో..

## నేడు ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధుల విడుదల

**న్యూఢిల్లీ, జూన్17(నిఘా న్యూస్):** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం 2018లో ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి వ్యవస్థను ప్రవేశపెట్టింది. వ్యవసాయం, సంబంధిత కార్యకలాపాలలో రైతులకు ఆర్థిక సహాయం అందించడం కేంద్ర ప్రభుత్వం లక్ష్యం. ప్రతి నాలుగు నెలలకు ఒకసారి అర్హులైన రైతుల బ్యాంకు ఖాతాల్లోకి నేరుగా రూ.2,000 జమ చేస్తారు. ఈ కార్యక్రమం ద్వారా దాదాపు 9.3 కోట్ల మంది రైతులు లబ్ది పొందారు. ఇక తాజాగా మూడోసారి ఏర్పాటైన నరేంద్ర మోదీ కొత్త ప్రభుత్వం ఇటీవల 17వ విడత సహాయాన్ని ప్రకటించింది. కొత్త ప్రభుత్వం తొలి సంతకంగా దాదాపు 20,000 కోట్ల రూపాయల మొత్తాన్ని ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటించారు. అయితే, ఈ నిధులు రైతుల ఖాతాలో జమ అయ్యాయో లేదో వారి ఆన్‌లైన్ లో తనిఖీ చేయవచ్చు. పిఎం కిసాన్ పథకం 17వ విడత విడుదలైన తర్వాత., కృషి సఖిలుగా నియమించబడిన 30,000 కంటే ఎక్కువ స్వయం సహాయక బృందాలకు ప్రధాని మోడీ సర్టిఫికేట్‌లను మంజూరు చేస్తారు. ఉత్తరప్రదేశ్ ప్రభుత్వంతో సమన్వయంతో కేంద్ర వ్యవసాయం మరియు రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ ఈ కార్యక్రమాన్ని నిర్వహించనుంది. ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన యొక్క 17వ విడతను 18 జూన్ 2024న ప్రధాని నరేంద్ర మోదీ విడుదల చేయనున్నారు. ఈ చర్య దేశవ్యాప్తంగా 9.3 కోట్ల మంది రైతులకు ప్రయోజనం చేకూరుస్తుందని అంచనా. ఇందుకోసం మొత్తం రూ.20,000 కోట్లు ఖర్చు కానుంది. ఈ విషయాన్ని కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ ప్రకటించారు.

## జమ్మూ కాశ్మీర్ బీజేపీ ఇంచార్జ్‌గా కిషన్ రెడ్డి

(మొదటిపేజీ తరువాయి)

ఇంఛార్జిగా నియమితులయ్యారు. మహారాష్ట్ర, హర్యానా, జార?ండ్ తో పాటు జమ్మూ కాశ్మీర్ అసెంబ్లీ ఎన్నికలకు బీజేపీ పార్టీ అధ్యక్షుడు జెపి నడ్డా పార్టీ ఎన్నికల ఇంచార్జ్‌లు, కో- ఇన్‌చార్జ్ లను నియమించారు.మహారాష్ట్ర, హర్యానా, జార్ఖండ్‌లలో ఈ ఏడాది చివర్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనుండ గా, జమ్మూ కాశ్మీర్‌లో సెప్టెంబర్ లోగా ఎన్నికలు నిర్వహించాలని సుప్రీం కోర్టు ఎన్నికల సంఘాన్ని ఆదేశించింది. బీజేపీ సీనియర్ నేత కేంద్ర మంత్రి భూపేందర్ యాదవ్ ను మహారాష్ట్ర ఇంచార్జిగా నియమించగా.., కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ రాష్ట్రానికి కో- ఇంఛార్జిగా వ్యవహరిస్తారని పార్టీ విడు దల చేసిన ఒక ప్రకటనలో తెలిపింది. అలాగే హర్యానాకు బీజేపీ ఎన్నికల ఇంచార్జిగా కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్, ఇంకా కో-ఇంఛార్జిగా త్రిపుర మాజీ ముఖ్యమంత్రి బిప్లబ్ కుమార్ దేబ్ నియమితులయ్యారు. ఇక మరో వైపు మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, కేంద్ర మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ జార్ఖండ్ ఎన్నికల ఇంచార్జిగా, ఉండగా అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిస్వా శర్మ రాష్ట్రానికి కో-ఇంఛార్జిగా వ్యవహరిస్తున్నారని తెలిపింది.

## జార్ఖండ్‌లో ఎన్‌కౌంటర్ నలుగురు మావోలు హతం

(మొదటిపేజీ తరువాయి)

మృతి చెందగా, ఇద్దరిని అరెస్టు చేశామని జార?ండ్ పోలీసు అధికార ప్రతినిధి, ఐజీ (ఆపరేషన్స్) అమోల్ వి హొంకర్ పీటీఐకి తెలిపారు. సెర్చ్ ఆపరేషన్‌లో ఒక రైఫిల్, మూడు రైఫిల్స్, ఒక పిస్టల్‌ను స్వాధీనం చేసుకు న్నట్లు హొంకర్ చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడు తూ.. హత్యకు గురైన మావోయిస్టులు చైబాసాలోని తాల్కోబాద్‌కు చెందిన జోనల్ కమాండర్ కండె హొన్‌హగాగా గుర్తించామని తెలిపారు. ఛత్తీస్‌గఢ్‌లోని జైగూర్ పోలీస్ స్టేషన్ ఏరియా, ఏరియా కమాండర్ సూర్య అలియాస్ ముండా దేవగం, మహిళా కేడర్ జుంగా పూర్తి అలియాస్ మార్లా ఉన్నట్లు తెలిపారు. సింగ్రాయ్ పై రూ. 10 లక్షలు, కాండేపై రూ. 5 లక్షలు, సూర్య పై రూ. 2 లక్షలు రివార్డు ఉంని పేర్కొన్నారు. సింగ్రాయ్, కాండే ఐఈడీ నిపుణులు. వారు ఐఇడిలు అమర్చడం, పర్యవేక్షించడం చేస్తారని ఐజి చెప్పారు. అరెస్టయిన మావోయిస్టులలో ఏరియా కమాండర్ టైగర్ అలియాస్ పాండు హన్స్దా, బత్రీ దేవగమ్ ఉన్నారు. మావోయిస్టులు సంచరిస్తు న్నారనే సమాచారంతో.. చైబాసా పోలీసులు, కోబ్రా 209, జార?ండ్ జాగ్వార్ మరియు సిఆర్‌పిఎఫ్‌లతో కూడిన భద్రతా బలగాలు సంయుక్తంగా సెర్చ్ ఆపరేషన్ నిర్వహించాయి. ఉదయం 5 గంటలకు బృందం ఆ ప్రాంతానికి చేరుకుని మావోయిస్టుల బృందంపై దాడి చేశారు. సుమారు గంటపాటు కాల్పులు జరిగాయి. కాల్పులు ముగిసిన అనంతరం.. భద్రతా దళాలు ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. అక్కడ అధునాతన ఆయుధా లతో సహా, మందుగుండు సామగ్రితో పాటు నాలుగు మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారు. తప్పించుకునేందుకు ప్రయత్నించిన ఇద్దరు మావోయిస్టులను భద్రతా బలగాలు అదుపులోకి తీసుకున్నారు.

## పార్టీకి, ప్రభుత్వానికి మధ్య వారధి మీరే

(మొదటిపేజీ తరువాయి)

మద్దతుతో పార్టీలో యువరక్తాన్ని చేర్చండి అని పల్లాకు సీఎం సూచించారు. ప్రతిపక్షంలో ఉన్న సమయంలో ఐదేళ్లు పడిన కష్టం, పార్టీ బలోపేతం కోసం చేసిన కృషిని గుర్తించి అతిపెద్ద బాధ్యత అప్పగించామని పల్లా శ్రీనివాస్‌తో సీఎం చంద్రబాబు అన్నారు. రాష్ట్ర అధ్యక్షుడిగా నియమితులైన నేపథ్యంలో ఉండవల్లి నివాసంలో ముఖ్యమంత్రి చంద్రబాబును పల్లా శ్రీనివాస్ యాదవ్ కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. 'సామర్థ్యంపై నమ్మకంతో అతిపెద్ద బాధ్యత నీకు అప్పగించాం. సమర్థమంతంగా నిర్వహించాలి. అధికారంలో ఉన్నపుడు ప్రతి కార్యకర్తను దగ్గరకు చేర్చుకోవాలి. ప్రతి ఒక్కరికి తగు గౌరవం కల్పించాలి. ప్రత్యేకంగా యువతను పార్టీలోకి ఆహ్వానించాలి. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాల నుంచి యువతను రాజకీయాల్లోకి స్వాగతించాలి. యువతతోనే సమాజంలో మార్పులు సాధ్యమవుతాయి. జాతీయ అధ్యక్షుడిగా పార్టీ పరంగా, సీఎంగా ప్రభుత్వ పరంగా అండగా ఉంటాను. నిత్యం కార్యకర్తలతో అనుసంధానమై పార్టీకి ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలవాలి. పార్టీ పరంగా అన్ని రకాలుగా సంపూర్ణ మద్దతు ఇస్తాను. సీనియర్ల సూచనలు, జూనియర్లు, యువత మద్దతుతో పార్టీని మరింత బలోపేతం చేయాలి. వచ్చే నెల నుంచి పార్టీ మెంబర్‌షిప్ డ్రైవ్‌ను కూడా పునఃప్రారం భించాలి' అని చంద్రబాబు సూచించారు. పార్టీ కోసం పని చేసిన ప్రతి కార్యకర్తకు, నాయకుడికి సముచిత న్యాయం చేసేలా చర్యలు తీసుకోవాలని పల్లా శ్రీనివాస్‌కు లోకేశ్ సూచించారు. పార్టీని గ్రామస్థాయిలో మరింత బలోపేతం చేయడం కోసం అనునిత్యం కష్టపడతానని ఈ సందర్భంగా పల్లా శ్రీనివాస్ యాదవ్ చెప్పారు. సీనియర్ల సలహాలతో పార్టీకి యువరక్తం ఎక్కించేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని, పార్టీ కోసం పని చేసిన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా చొరవ తీసుకుంటానని చెప్పారు.

## 28 మంది ఐపిఎస్‌ల బదిలీ

(మొదటిపేజీ తరువాయి)

వ్యాప్తంగా భారీగా ఐపీఎస్‌ల బదిలీలు చేపట్టింది. పలు జిల్లాల ఎస్పీలు సహా ఏకంగా 28 మంది ఐపీఎస్‌లను ప్రభుత్వం బదిలీ చేసింది. ఈ మేరకు సోమవారం రాత్రి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉత్తర్వులు జారీ చేసారు. హైదరాబాద్ ట్రాఫిక్ డీసీపీగా రాహుల్ హెగ్డే, ఏసీబీ జాయింట్ డైరెక్టర్‌గా రుత్‌రాజ్, సీఐడీ ఎస్పీగా విశ్వజిత్ కంపాటి, జోగులాంబ గద్వాల ఎస్పీగా టి. శ్రీనివాసరావు, సూర్యాపేట ఎస్పీగా సన్‌ప్రీత్‌సింగ్, జగిత్యాల ఎస్పీగా అశోక్ కుమార్, మహబూబ్ నగర్ ఎస్పీగా జానకీ ధరావత్, మంచిర్యాల డీసీపీగా భాస్కర్, బాలానగర్ డీసీపీ సురేష్ కుమార్ నియమితులయ్యారు. హైదరాబాద్ ట్రాఫిక్ డీసీపీ సుబ్బారాయుడును డీజీపీ ఆఫీసుకు అటాచ్ చేశారు.

## హైదరాబాద్‌లో భారీ వర్షం

(మొదటిపేజీ తరువాయి)

గాలులతో కూడిన భారీ వర్షం పడుతోంది. లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి.నగరంలోని జూబ్లీహిల్, బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, ఖైరతాబాద్, శేరిలింగంపల్లి, రాజేంద్రనగర్, ఒః నగర్, కొత్తపేట, దిల్ సుఖ్ నగర్, మలక్ పేట, సంతోష్ నగర్, ఐస్ సదన్, ఉప్పల్, కాప్రా, మేడ్చల్, మాదాపూర్, గచ్చిబౌలి, హైటెక్ సిటీ, కొండాపూర్, మియాపూర్, బీహెచ్‌ఈఎల్, సికింద్రాబాద్, బేగంపేట, అవిరీర్‌పేటలో భారీ వర్షం పడుతోంది. ఫిలింనగర్‌లో భారీ వర్షం పడింది. గ్రేటర్ హైదరాబాద్ వ్యాప్తంగా జీహెచ్‌ఎంసీ అలర్ట్ అయింది. అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటికి రావద్దంటూ హెచ్చరించింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలంటూ బల్దియా సూచించింది.

# పోలవరం అస్తవ్యస్తం

(మొదటిపేజీ తరువాయి)

మంత్రులు నిమ్మల రామానాయుడు, కొలుసు పార్థసారథితో పాటు ఎమ్మెల్యేలు, తెదేపా ముఖ్య నేతలు ఆయనకు స్వాగతం పలికారు.అనంతరం ప్రాజెక్టు వద్దకు చేరుకుని అధికారులతో మాట్లాడారు. స్పిల్‌వే, కాఫర్ డ్యామ్, డయాఫ్రమ్ వాల్ పనుల పురోగతిపై జలవనరుల శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆ తర్వాత వారితో కలిసి బస్సులో ప్రాజెక్టు పరిసరాలను పరిశీలించారు. అక్కడ ఏర్పాటు చేసిన ఫొటో ప్రదర్శనను తిలకించారు. గతంలో ఎడమగట్టు వద్ద కుంగిన గైడ్ బండ్ ప్రాంతాన్ని పరిశీలించి అధికారులతో మాట్లాడారు. 22, 23 గేట్ల నుంచి ప్రాజెక్టు పరిసరాలను చూశారు. పరిశీలన అనంతరం మధ్యాహ్నం 2 గంటల తర్వాత అధికారులతో సీఎం సమీక్ష నిర్వహించనున్నారు. 3 గంటల తర్వాత విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వివరాలను వెల్లడించనున్నారు. సీఎంగా చంద్రబాబు బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలి పర్యటన ఇదే. 201419 మధ్య సోమవారాన్ని పోలవారంగా పిలుస్తూ క్రమం తప్పకుండా ప్రాజెక్టును చంద్రబాబు సందర్శించి పనుల పురోగతిని పర్యవేక్షించారు.

పోలవరం ప్రాజెక్టు కోసం తాను పడిన కష్టాన్ని జగన్ బూడిదలో పోసిన పన్నీరు చేశారని మండిపడ్డారు. ఈ ప్రాజెక్టుకు ఎలాంటి ఆటంకాలు రాకూడదనే ఉద్దేశంతో తెలంగాణలోని ఏడు మండలాలను ఏపీలో విలీనం చేసేలా ఆనాడు కేంద్రాన్ని ఒప్పించాను. ప్రాజెక్టు మొదలు పెట్టిన దగ్గర నుంచి ఎన్నో సంక్షోభాలు ఎదురయ్యాయి. జాతీయ ప్రాజెక్టుగా విభజన చట్టంలో చేర్చడంతో తెదేపా హయాంలోనే 72 శాతం ప్రాజెక్టును పూర్తి చేశాం.15 లక్షల క్యూసెక్కులు స్పిల్ వేపై డిశ్చార్జ్ అవుతాయని అన్నారు. సీఎంగా బాధ్యతలు చేపట్టిన అనంతరం ఆయన తొలిసారిగా పోలవరం ప్రాజెక్టును సందర్శించారు. అధికారులతో సమీక్ష నిర్వహించారు. స్పిల్‌వే, కాఫర్ డ్యామ్, డయాఫ్రమ్ వాల్ పనుల పురోగతి వివరాలను జలవనరుల శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆ తర్వాత విలేకరులతో చంద్రబాబు మాట్లాడారు. రాజకీయాల్లో ఉండదగని వ్యక్తి వచ్చి రాష్ట్రానికి శాపంగా మారారు. వైకాపా ప్రభుత్వం రాగానే రివర్స్ టెండరింగ్ చేపట్టారు. ఏజెన్సీతోపాటు సిబ్బందినీ మార్చారు. డయాఫ్రమ్ వాల్‌ను గత ప్రభుత్వం కాపాడు కోలేదు. పోలవరం విషయంలో జగన్ క్షమించరాని తప్పులు చేశారు. ఈ ప్రాజెక్టుపై నేను వందసార్లు సమీక్షించా.. 30 సార్లు సందర్శించా. రూ.446 కోట్లతో మరమ్మతులు చేసినా బాగవుతుందనే పరిస్థితి లేదు. సమాంతరంగా డయాఫ్రమ్ వాల్ కడితే రూ.990 కోట్లు ఖర్చవుతుంది. గతంలో ప్రాజెక్టు నిర్మాణం కొనసాగి ఉంటే 2020 చివరినాటికి పూర్తయ్యేది. పోలవరం పూర్తికి నాలుగు సీజన్లు కావాలని అధికారులు చెబుతున్నారు. అన్నీ సవ్యంగా జరిగితేనే నాలుగేళ్లు పడుతుందని అధికారులు అంటున్నారని అన్నారు. ఎలాంటి వ్యక్తి రాజకీయాల్లో ఉండకూడదో ఇదొక కేస్ స్టడీ. రూ.వేల కోట్ల ప్రజాధనం వృథా అయ్యింది. అప్పుడే ప్రాజెక్టు చేపడితే తక్కువ ఖర్చుతో పూర్తయ్యేది. ప్రస్తుతం ప్రాజెక్టు వ్యయం పెరిగింది. నష్టం చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలి. ఏజెన్సీని మార్చవద్దని కేంద్రం రాష్ట్రానికి చెప్పింది. అలా మార్చితే ప్రాజెక్టుకు జవాబుదారీ తనం ఉండదని చెప్పారు. ఏజెన్సీలను మార్చడమే ప్రాజెక్టు ఆలస్యానికి కారణం. దీనికి బాధ్యత ఎవరు తీసుకుంటారు?. ప్రజలనే కాదు, విలేకరులను, ప్రతిపక్ష నేతగా నన్ను కూడా ఇక్కడికి రానీయలేదు. ప్రస్తుతం ప్రాజెక్టు అంతా క్లిష్టంగా మారిపోయింది. ఈ చిక్కుముడు లు అన్నీ విప్పే ప్రయత్నం చేస్తున్నాం. ఈ ప్రాజెక్టు ద్వారా నదులు అనుసంధానం చేసి రాష్ట్రంలోని ప్రతీ ఎకరాకు నీరు ఇవ్వాలని కలలు కన్నా. రాష్ట్రంలోని ప్రతి వ్యక్తికి చెందిన ప్రాజెక్టు ఇదని చంద్రబాబు అన్నారు. ఇక డ్యామ్ ఎత్తు 45.72 మీటర్ల డ్యాం ఎత్తు ఉంటే 194 టీఎంసీల నీరు నిల్వ ఉంటుందని, ఆ ఎత్తును తగ్గించడానికి ప్రయత్నించారని చంద్రబాబు అన్నారు. స్పిల్ వే ద్వారా 50 లక్షల క్యూసెక్కుల నీరు వెళ్లేలా డిజైన్ చేశామని, చైనాలో త్రీ గార్జియస్ ప్రాజెక్టు ద్వారా మాత్రమే అంత ఎక్కువ వాటర్ డిశ్చార్జి అవుతోందని పేర్కొన్నారు. రాజకీయాల్లో ఉండ తగని వ్యక్తి రాజకీయాల్లోకి వస్తే ఇలాగే జరుగుతుందని మాజీ సీఎం జగన్‌పై సీఎం చంద్రబాబు తీవ్ర విమర్శలు గుప్పించారు. 'ఆయన రావడం తప్పు కాదు. క్షమించరాని నేరం. అప్పటి నా కష్టాన్ని బూడిదలో పోసిన పన్నీరు చేశారు. వైసీపీ ప్రభుత్వం రావడమే రివర్స్ టెండరింగ్ అన్నారు. అధికారంలోకి వచ్చిన ఐదు రోజుల్లోనే కాంట్రాక్టు ఏజెన్సీని మార్చేశారు. 2020 వరదల్లో డయాఫ్రం వాల్ 35 శాతం పాడయ్యింది. రూ.480 కోట్లతో అత్యవసరంగా నిర్మిస్తే దానిని అలా చేశారు' అని వివరించారు. పోలవరం ప్రాజెక్టు డయాఫ్రం వాల్ దెబ్బతిన్నదని సీఎం చంద్రబాబు వివరించారు. దెబ్బతిన్న దానికి సమాంతరంగా మరోటి నిర్మిస్తే రూ.447 కోట్లు వ్యయం అవుతుందని,



మొత్తం అంతా కట్టాలంటే రూ.990 కోట్లు అవుతుందని చెప్పారు. రెండు కాపర్ డ్యామ్‌లను రూ.550 కోట్లతో నిర్మించారని పేర్కొన్నారు. రూ.2 వేల కోట్లు కాపర్ డ్యాం గ్యాప్ నిర్మాణానికి అవుతుందని, ఇప్పుడు ప్రాజెక్టు పూర్తి కావాలంటే 4 ఏళ్ల సమయం పడుతుందని చెబుతున్నారని తెలిపారు. కాపర్ డ్యాం సీపేజీలు ఉ న్నాయి.. వరదలు వస్తే మరింత నష్టం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. సాగునీటి ప్రాజెక్టుల కోసం ఏడాదికి సరాసరిన రూ.13,683 కోట్లు ఖర్చు చేశామని, పోలవరం ప్రాజెక్టులో ఎలాంటి రహస్యాలు లేవు.. కేస్ స్టడీగా అందరికీ తెలియాలి చంద్రబాబు వివరించారు. ప్రాజెక్టు పూర్తిగా అస్తవ్యస్తమైందని, ప్రాజెక్టు కొట్టుకుపోతే ఇక రివర్స్ టెండరింగ్ ఏమిటీ? అని చంద్రబాబు ప్రశ్నించారు.

# వయనాడ్‌ను వదులుకున్న రాహుల్

(మొదటిపేజీ తరువాయి)

కానుంది. ఖర్గే నివాసంలో జరిగిన సమావేశంలో సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, కేసీ వేణుగోపాల్ పాల్గొన్నారు. రాహుల్ గాంధీ 2019 ఎన్నికల్లో ఉత్తరప్రదేశ్‌లోని అమేథీతో పాటు కేరళలోని వయనాడ్‌లో పోటీ చేయగా, అమేథీలో ఓటమిని చవిచూశారు. అయితే, వయనాడ్ నుంచి ఘనవిజయం సాధించారు. రాయబరేలి నుంచి వరుసగా ఎన్నికవుతూ వస్తున్న సోనియాగాంధీ 2024 లోక్‌సభ ఎన్నికల్లో పోటీకి దూరమవుతున్నట్టు ప్రకటించారు.

అనంతరం ఆమె రాజ్యసభకు ఎన్నికయ్యారు. దీంతో అటు వయనాడ్‌తో పాటు ఇటు రాయబరేలి నుంచి కూడా వ్యూహాత్మకంగా రాహుల్‌ను కాంగ్రెస్ పార్టీ బరిలోకి దింపింది. అందుకు తగ్గట్టే ఈ రెండు నియోజకవర్గాల్లోనూ రాహుల్ భారీ మెజారిటీతో గెలుపొందారు. అయితే, రెండు నియోజకవర్గాల్లో ఏదో ఒక నియోజకవర్గాన్ని వదులుకోవాల్సి రావడంతో కాంగ్రెస్ సోమవారంనాడు మరోసారి వ్యూహాత్మకంగా వ్యవహరించింది. వయనాడ్ సీటును రాహుల్



వదులుకోవడం ద్వారా అక్కడ జరిగే ఉప ఎన్నికల్లో ప్రియాంక గాంధీని రంగంలోకి దించాలని, ప్రియాంకను తిరిగి గెలిపించడం ద్వారా రెండు సీట్లు తమకు చాలా కీలకమనే సంకేతాలు పంపాలని కాంగ్రెస్ నిర్ణయించు కుంది. రాయబరేలి సీటును రాహుల్ గాంధీ ఉ ంచుకోవాలని, వయనాడ్‌లో ప్రియాంక గాంధీని పోటీలోకి దింపాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయం తీసుకున్నట్టు సమావేశానంతరం విలేకరులతో మాట్లాడుతూ కేసీ వేణుగోపాల్ తెలిపారు. పార్టీ నిర్ణయంతో ప్రతి ఒక్కరూ సంతోషంగా ఉన్నారని చెప్పారు. కేరళ ప్రజలకు ప్రియాంక అంటే చాలా ఇష్టమని, భారీ మెజారిటీతో ఆమె గెలుస్తారని అన్నారు.కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ.. ఈ సార్వత్రిక ఎన్నికల్లో రెండు చోట్లా పోటీ చేసి విజయం సాధించిన విషయం తెలిసిందే. వయనాడ్, రాయ్‌బరేలీ నుంచి ఆయన గెలుపొందారు. వీటిలో ఏ స్థానాన్ని వదులుకుంటారని సర్వత్రా ఆసక్తి నెలకొంది. తాజాగా దీనిపై రాహుల్ నిర్ణయం తీసుకున్నారు. వయనాడ్ ఎంపీ సీటును ఆయన వదులుకోనున్నారు. రాయ్‌బరేలీ ఎంపీగా ఆయన కొనసాగనున్నారు. ఈ మేరకు ఏఐసీసీ భేటీలో ఈ అంశంపై చర్చ జరిగింది. రాహుల్‌గాంధీ వయనాడ్‌ను వదులుకుంటారని కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే ప్రకటించారు. దీంతో వయనాడ్‌లో జరగనున్న ఉప ఎన్నికలో పోటీ చేసేందుకు ఆయన సోదరి, కాంగ్రెస్ నేత ప్రియాంక గాంధీకి ఛాన్స్ దక్కింది. ప్రత్యక్ష రాజకీయాల్లో పోటీ చేయడం ఆమెకు ఇదే తొలిసారి. ఈ సందర్భంగా ఖర్గే మాట్లాడుతూ.. రాయ్‌బరేలీ కాంగ్రెస్ కంచుకోటగా పేరొందిం ది. అక్కడి ప్రజలు గాంధీ కుటుంబంపై ఎంతో అభిమానం చూపుతున్నారు. అందుకే ఆ స్థానా న్నే రాహుల్ ఎంచుకోవాలని పార్టీ నిర్ణయించిం ది. ఇది కాంగ్రెస్ పార్టీకి మేలు చేస్తుందని భావిస్తున్నాం. వయనాడ్ ప్రజలకు కూడా కాం గ్రెస్‌పై ఎనలేని అభిమానం చూపు తున్నారు. వారి కోసం ప్రియాంకను బరిలోకి దింపుతు న్నాం' అని ఖర్గే వెల్లడించారు.

# ప్రశాంతంగా బక్రీద్ ప్రార్థనలు

(మొదటిపేజీ తరువాయి)

బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎక్కడా అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోలేదు. ముస్లింలు పరస్పరం శుభాకాంక్షలు తెలిపారు. పలువురు నేతలు ముస్లింతకు అభినందనలు తెలిపారు. కొన్ని రోజులుగా తెలంగాణ రాష్ట్రంలో వివాదాస్పద ఘటనలు చోటు చేసుకుంటున్నాయి. బక్రీద్ సందర్భంగా గోవధ జరగకుండా చూడాలని ఒక వర్గం అరాటపడుతుంటే, గోవధ జరుపుతామని మరో వర్గం చర్యలకు పాల్పడుతుంది. ఈ ఇతరుణంలో పోలీసులు అనేక ప్రాంతాల్లో చెక్ పోస్టులు ఏర్పాటు చేశారు. గోవుల తరలింపుకు సంబంధించి తెలంగాణ హైకోర్టు సైతం పోలీసు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఎక్కడా గోవుల తరలింపు జరగకుండా అడ్డుకోవాల్సిందిగా పోలీసులకు చెప్పింది. బిజెపి ఎమ్మెల్యే రాజాసింగ్ వేసిన పిటీషన్‌పై విచారణ జరిపిన తెలంగాణ హైకోర్టు ఈ ఆదేశాలు జారీ చేసింది. పోలీసులు ఎన్ని చెక్ పోస్టులు పెట్టినా.. కొన్నిచోట్ల గోవులను అక్రమంగా తరలించి గోవధ జరిపేందుకు నిర్ణయించినట్లు సమాచారం. రాష్ట్రవ్యాప్తంగా ఇలాంటి పరిణామాలు జరిగిన ప్రతి చోట ఘర్షణలు తలెత్తాయి. మెదక్ లాంటి ప్రాంతాల్లో ఇప్పటికీ ఇంకా ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. హైదరాబాదులో కూడా చాలా ప్రాంతాల్లో గోవుల తరలింపును ఒక వర్గం యువకులు అడ్డుకొని ఆందోళన చేశారు. గోవులను తరలిస్తున్న వ్యక్తులపై పోలీసులు కేసులు పెట్టడం లేదంటూ విశ్వహిందూ పరిషత్, బజరంగ్‌దళ్ నేతలు సైతం ఆరోపించారు. అయితే నగరానికి సంబంధించి ఇలాంటి గొడవలు చోటు చేసుకోకుండా గో భక్త ఉత్సవ సేవా సమితి అధ్యక్షుడు గణేష్ యాదవ్ ఓ కొత్త నిర్ణయం తీసుకున్నారు. ఇరువర్గాలు గొడవ పడకుండా చూసే ప్రయత్నంలో భాగంగా ఆయన పాతబస్తీలోని సున్నితమైన ప్రాంతాల్లో పర్యటించారు. గో వధ కోసం జరుగుతున్న అమ్మకాలను గమనించి తానే గోవులను కొనే ప్రయత్నం చేశారు. పాతబస్తీలో ఉన్న గోవులను రక్షించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు అయిన తెలిపారు. పాతబస్తీలో ఉన్న 15 ఎద్దులు, రెండు ఆవులను గణేష్ యాదవ్ కొనుగోలు చేశారు. ఒక్కొక్క ఆవును రూ.35 వేలకు కొనుగోలు చేశారు. గణేష్ యాదవ్ చేసిన పనిని హిందూ సంఘం నేతలు అభినందించారు. బక్రీద్ రోజు గోవుల విక్రయాలు జరగకుండా.. గోవులను విక్రయిస్తున్న వారి నుండే వాటిని కొనుక్కొని తమ ప్రాంతానికి తరలించే ప్రయత్నం చేయాలని అయిన పిలుపునిచ్చారు. ఇలా చేస్తే గోవధ జరగకుండా ఉండేందుకు ఆస్కారం ఉ ంది అని ఆయన తెలిపారు. ఇప్పటివరకు గోవుల తరలింపుకు సంబంధించి పోలీసులు 100కు పైగా కేసులు నమోదు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 200 చెక్ పోస్ట్‌లు పెట్టి గోవుల తరలింపును అడ్డుకుంటున్నారు. బక్రీద్ పండుగ రోజు హిందూ సంఘాలు కొత్త నిర్ణయం తీసుకున్నాయి.

# బెంగాల్‌లో ఘోర రైలు ప్రమాదం

(మొదటిపేజీ తరువాయి)

కోల్‌కతాలోని సీల్దాకు వెళ్తున్న కాంచనజంగా ఎక్స్‌ప్రెస్ సిలిగురి దాటిన తర్వాత రంగపనీర్ స్టేషన్ సమీపంలో ప్రమాదానికి గురైందని చెబుతున్నారు. ఈ ప్రమాదంలో రైలు వెనుక భాగంలో ఉన్న మూడు బోగీలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఈ ప్రమాదంలో రెండు ప్రయాణీకుల బోగీలు, ఒక పార్శిల్ బోగీ దెబ్బతిన్నట్లు రైల్వేశాఖ నుంచి సమాచారం అందింది. ఈ ఘటనలో మరికొంత మంది గాయపడగా, క్షతగాత్రులను ఆసుపత్రులకు తీసుకెళ్లారు. రెస్క్యూ టీమ్‌లు ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు ప్రారంభించాయి. ఈ ప్రమాదం నేపథ్యంలో ఆ ప్రాంతంలో రైళ్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఈ ఘటనపై సమాచారం తెలుసుకున్న పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ స్పందించి ఏ వేదికగా ఓ పోస్ట్ చేశారు. డార్జిలింగ్ జిల్లాలోని ఫన్‌సిదేవా ప్రాంతంలో జరిగిన విషాద రైలు ప్రమాదం గురించి తెలుసుకుని షాక్ అయ్యానని తెలిపారు. కాంచనజంగా ఎక్స్‌ప్రెస్‌ను గూడ్స్ రైలు ఢీకొట్టింది. ఈ నేపథ్యంలో వైద్యులు, అంబులెన్స్‌లు, విపత్తు బృందాలు రెస్క్యూ, రికవరీ, వైద్య సహాయం కోసం స్థలానికి చేరుకున్నాయని, యుద్ధప్రాతిపదికన చర్యలు చేపడుతున్నారని వెల్లడించారు. వైద్యులు, అంబులెన్స్‌లు, విపత్తు బృందాలు వెంటనే ఘటనాస్థలికి చేరుకుని యుద్ధప్రాతిపదికన సహాయ చర్యలు ప్రారంభించినట్లు ఎక్స్ వేదికగా తెలిపారు. కాంచన్‌జంగా ఉన్న అదే ట్రాక్‌పై వెనుకనుంచి వచ్చిన ఓ గూడ్స్ రైలు బలంగా ఢీ కొట్టింది. దీంతో కాంచన్‌జంగా రైలుకు చెందిన ఓ బోగీ గాల్లోకి లేచింది. ప్రమాద తీవ్రతకు గూడ్స్ రైలు బోగీలు చెల్లాచెదురుగా పడిపోయాయి. ఎక్స్‌ప్రెస్ రైలు బోగీలు సైతం పట్టాలు తప్పాయి. ఘటనాస్థలి వద్ద చెల్లాచెదురుగా పడి ఉన్న రైలు బోగీలు చూస్తే ప్రమాద తీవ్రత ఎంత ఎక్కువగా ఉందో తెలుస్తోంది . ఈ ఘటనలో మృతుల సంఖ్య కూడా పెరిగే అవకాశం ఉందని స్థానిక అధికారులు భావిస్తున్నారు.రెండు రైళ్లు ఢీ కొట్టడంతో రైళ్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఈ రూట్‌లో వెళ్లే పలు రైళ్లను అధికారులు దారి మళ్లించారు. మరికొన్నింటిని రద్దు చేశారు. మరోవైపు ఈ ఘటనపై రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ స్పందించారు. ఎన్‌ఎఫ్‌ఆర్ జోన్‌లో దురదృష్టకర ప్రమాదం జరిగిందన్నారు. యుద్ధప్రాతిపదికన సహాయక చర్యలు కొనసాగుతున్నట్లు చెప్పారు. రైల్వే, ఎన్డీఆర్‌ఎఫ్, ఎస్డీఆర్‌ఎఫ్ బృందాలు సమన్వయంతో పనిచేస్తున్నట్లు తెలిపారు.

### రైలు ప్రమాద ఘటనపై రాష్ట్రపతి, ప్రధాని దిగ్భ్రాంతి

పశ్చిమ బెంగాల్‌లో సోమవారం ఉ దయాన్నే ఘోర రైలు ప్రమాదం జరిగింది. రెండు రైళ్లు ఢీ కొన్న ఘటనలో మృతుల సంఖ్య 9కి చేరింది. దాదాపు 60 మందికిపైగా తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటనపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని మోదీ విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. 'డార్జిలింగ్‌లో జరిగిన రైలు ప్రమాదంలో పలువురు మరణించిన వార్త బాధ కలిగించింది.మృతుల కుటుంబాలకు సానుభూతి తెలియజేస్తున్నా. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నా' అని రాష్ట్రపతి ఎక్స్‌లో పేర్కొన్నారు. రైలు ప్రమాద ఘటనపై ప్రధాని మోదీ సైతం విచారం వ్యక్తం చేశారు. 'బెంగాల్‌లో జరిగిన రైలు ప్రమాదం బాధాకరం. బాధిత కుటుంబాలకు సంతాపం తెలియజేస్తున్నా. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నా. సహాయక చర్యలు కొనసాగుతున్నాయి' అని మోదీ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. మృతుల కుటుంబాలకు ప్రధానమంత్రి జాతీయ సహాయ నిధి నుంచి 2 లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియాను కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. గాయపడిన వారికి రూ.50వేలు ఇస్తామని పీఎంఓ తెలిపింది. అసోంలోని సిల్చార్ నుంచి కోల్‌కతాలోని సెల్దాకు బయల్దేరిన కాంచన్‌జంగా ఎక్స్‌ప్రెస్ రైలును న్యూజల్‌పాయ్ గుడి జంక్షన్ సమీపంలోని రంగపాని స్టేషన్ వద్దకు రాగానే అదే ట్రాక్‌పై వెనుకనుంచి వచ్చిన ఓ గూడ్స్ రైలు బలంగా ఢీ కొట్టింది. దీంతో కాంచన్‌జంగా రైలుకు చెందిన ఓ బోగీ గాల్లోకి లేచింది. ప్రమాద తీవ్రతకు బోగీలు చెల్లాచెదురయ్యాయి. పరిస్థితిని సీఎం మమతా బెనర్జీ సమీక్షించారు. బాధితులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. కాగా.. ఈ ఘటనలో మృతుల సంఖ్య ఇంకా పెరుగుతుందని అధికారులు చెబుతున్నారు.

## గర్భిణికి ఆర్టీసీ సిబ్బంది కాన్పు అభినందించిన సిఎం రేవంత్



**హైదరాబాద్,జూన్17(నిఘా న్యూస్):** కరీంనగర్ బస్ స్టేషన్‌లో గర్భిణికి కాన్పు చేసి మానవత్వం చాటుకున్న టీజీఎస్‌ఆర్టీసీ మహిళా సిబ్బందికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు. సకాలంలో స్పందించడం వల్ల తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నారని పేర్కొన్నారు. విధి నిర్వహణలో ఇలాగే మంచి పేరు తెచ్చుకోవాలని ఆశిస్తున్నట్లు సీఎం ఎక్స్(ట్విటర్)లో పోస్టు పెట్టారు. ఈ ఘటనకు సంబంధించి పత్రికల్లో వచ్చిన వార్త చూసి సీఎం స్పందించారు. ఊరెళ్దామని వచ్చిన ఓ నిండు గర్భిణి కరీంనగర్ బస్టాండ్‌లో నొప్పులు పడుతుంటే ఆర్టీసీ మహిళా సిబ్బంది చీరలు అడ్డుపెట్టి డెలివరీ చేశారు. 108 వాహనం వచ్చే లోపే సాధారణ ప్రసవం చేసి తల్లి, బిడ్డను ఆస్పత్రికి తరలించారు. దీంతో వీరిపై ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.

## ఫోన్ ట్యాపింగ్ కేసు మరింత వేగవంతం

**టెక్నికల్ ఆధారాలను సేకరించిన దర్యాప్తు బృందం**

**కొండాపూర్ కన్వర్జెన్ ఇన్నోవేషన్ ల్యాబ్స్‌లో సోదాలు**

**హైదరాబాద్,జూన్17(నిఘా న్యూస్):** తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ సంచలనం సృష్టించింది. ఈ కేసులో పోలీసులు మరింత వేగం పెంచారు. తాజాగా, ఈ కేసులో మరో కీలక మలుపు చోటుచేసుకుంది. ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు, ఓ చానల్ ఓనర్ శ్రవణ్ రావును త్వరలోనే అమెరికా నుంచి రానున్నారు. వీళ్లను తీసుకొచ్చేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు. తాజాగా, ఈ కేసులో కీలకమైన టెక్నికల్ ఆధారాలను దర్యాప్తు బృందం సేకరించింది. హైదరాబాద్ పట్టణంలోని కొండాపూర్‌లో కన్వర్జెన్ ఇన్నోవేషన్ ల్యాబ్స్‌లో దర్యాప్తు అధికారులు సోదాలు నిర్వహించారు. ఈ మేరకు కన్జర్వేషన్ ఇన్నోవేషన్ ల్యాబ్స్‌లో మూడు సర్వర్లు, హార్డ్ డిస్క్‌లతో పాటు ఐదు మాక్ మినీ డివైజ్‌లు సీజ్ చేసినట్లు అధికారులు తెలిపారు. దీంతో పాటు ఆ సంస్థ డైరెక్టర్ పాల్ రవికుమార్‌కు నోటీసులు అందించారు. అనంతరం ఆయనను విచారణ చేస్తున్నారు. ఈ కేసులో కీలకమైన ఆధారాలను ఆయన నుంచి సేకరించే పనిలో పోలీసులు నిమగ్నమయ్యారు. ఇప్పటికే టెక్నికల్ ఎవిడెన్స్‌కు సంబంధించిన వివరాలను పోలీసులు రాబట్టినట్లు సిట్ వెల్లడిరచింది. కన్జర్వేషన్ ఇన్నోవేషన్ ల్యాబ్స్‌లో పనిచేసే ఓ సీనియర్ మేనేజర్ రాగి అనంత చారి, సాఫ్ట్ వేర్ ఇంజనీర్ ఓలేటి సీతారం శ్రీనివాస్‌ల స్టేట్‌బమెంట్ తదితర విషయాలను రికార్డు చేశారు. అనంతరం కన్జర్వేషన్ ఇన్నోవేషన్ ల్యాబ్స్ పరికరాలను ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపించారు. అయితే ఆ సంస్థ డైరెక్టర్ పాల్ రవికుమార్ 160 సీఆర్పీసీ నోటీస్ జారీ చేసి స్టేట్‌మెంట్‌ను రికార్డు చేసినట్లు పోలీసులు తెలిపారు. ప్రస్తుతం ఈ కేసులో సిట్ ముమ్మరంగా దర్యాప్తు చేపడుతోంది. త్వరలోనే మరిన్ని కీలక ఆధారాలు వెల్లడిరచనున్నట్లు సీట్ పేర్కొంది.

## విశాఖను గంజాయి కేంద్రంగా చేసిన జగన్



(మొదటిపేజీ తరువాయి)

మండిపడ్డారు. విశాఖను పరిపాలనా రాజధానిగా చేస్తామని చెప్పిన జగన్.. గంజాయి రాజధానిగా మార్చారని విమర్శలు గుప్పించారు. వైసీపీ నాయకులు కూడా గంజాయిని అమ్ముకుంటున్నారని, సోమవారం నుంచి గంజాయి ఉక్కుపాదం మోపుతున్నామని హెచ్చరించారు. గంజాయి అరికట్టడానికి టాస్క్ ఫోర్స్‌ని ఏర్పాటు చేస్తున్నామని హోంమంత్రి అనిత ప్రకటించారు. రాత్రి 8 తర్వాత చీకట్లో గుంపులు గుంపులుగా ఉన్న వారిపై పోలీసుల చర్యలు ఉంటాయని ఆమె వార్నింగ్ ఇచ్చారు. గంజాయి తీసుకు న్న వారికి సంబంధించిన సమాచారం ఇస్తే పారితోషికం ప్రకటిస్తామని ప్రకటించారు. గడిచిన 5 సంవత్సరాల్లో పోలీస్ వ్యవస్థను నిర్వీర్యం చేశారని, పోలీసులకు ఏ అలవెన్స్‌లు ఇవ్వలేదని విచారం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఈవ్‌టీజింగ్‌పై కఠిన చర్యలు తీసుకుంటామని హోంమంత్రి అనిత హెచ్చరించారు. జగన్ ప్రభుత్వం రాష్ట్రంలో కనీసం పోలీస్ అకాడ మని కూడా ఏర్పాటు చెయ్యలేదని, పోలీస్ వ్యవస్థకు వచ్చిన ఫండ్స్‌ను పక్కదోవ పట్టించారని మంత్రి విమర్శించారు. తాము వైసీపీ వాళ్లపై దాడి చెయ్యాలనుకుంటే ఎప్పుడో చేసేవాళ్లమని, కానీ తాము కక్ష సాధింపు చర్యలకు పాల్పడబోమని వ్యాఖ్యానించారు. 'దిశా చట్టం లేదు. దిశ పోలీస్ స్టేషన్‌ను మహిళా పోలీస్ స్టేషన్‌గా మార్చుతాం. వైసీపీ మూలాలున్న పోలీసులు తప్పుకోండి. లేదంటే పద్ధతి మార్చుకోండి. ఇది రిక్వెస్ట్ మాత్రమే. ఎవరి మీదా కక్ష సాధించబోం. మాది నాయకుడు చెప్పిందే మేము ఫాలో అవుతాం. తప్పు చేసిన వారి మీద చట్టపరంగా చర్యలు తీసుకుంటాం' అంటూ హోంమంత్రి అనిత కీలక వ్యాఖ్యలు చేశారు.

# అల్లాపై విశ్వాసంతో సన్మార్గంలో జీవనం సాగించాలి

**•షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**



**షాద్ నగర్ జూన్ 17(నిఘా న్యూస్):** త్యాగానికి ప్రతీకగా జరుపుకునే బక్రీద్ (ఈద్ ఉల్ అజ్ ) పండుగ సందర్భంగా షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. షాద్ నగర్ పట్టణంలోని ఫరూక్ నగర్ ఈద్గా వద్ద బక్రీద్ పండగ పురస్కరించుకొని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తదితర కాంగ్రెస్ శ్రేణులు తదితరులు ముస్లిం ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఇస్లాం ప్రవక్తల్లో ఒకరైన ఇబ్రహీం అస్సలామ్, అల్లాహ్ ఆజ్ఞను శిరసావహించి తన కుమారుడిని సైతం బలి ఇచ్చేందుకు సిద్ధం కావడాన్ని స్మరిస్తూ ప్రపంచ వ్యాప్తంగా ముస్లింలు సోమవారం ఈ పండుగ జరుపుకుంటున్నారని గుర్తు చేశారు. ప్రవక్తల అచంచలమైన దైవ భక్తి, త్యాగ నిరతికి బక్రీద్ పండుగ అద్దం పడుతుందన్నారు. జీవితంలో ఎదురయ్యే సమస్యలకు భయపడకుండా, దేవుని పై విశ్వాసంతో సన్మార్గంలో జీవనం సాగించాలని బక్రీద్ పండుగ మానవాళికి గొప్ప సందేశాన్ని ఇస్తుందన్నారు. తమకు ఉన్న దాంట్లో నుంచే ఇతరులకు పంచి పెట్టడాన్ని మించిన దాతృత్వం మరొకటి లేదనే స్ఫూర్తిని చాటిచెపుతోందని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా స్థానిక మత పెద్దలు అదేవిధంగా పిసిసి సభ్యులు మహమ్మద్ అలీ ఖాన్ బాబర్ మున్సిపల్ చైర్మన్ నరేందర్ మాజీ చైర్మన్ విశ్వం మైనార్టీ నేత జమ్రుద్ ఖాన్ స్థానిక ఎస్టి నాయకులు రఘు పట్టణ సీనియర్ నాయకులు చెంది తిరుపతి రెడ్డి తదితరులు మైనార్టీలకు శుభాకాంక్షలు తెలిపారు.

## మార్కండేయ స్వామికి ఎమ్మెల్యే పూజలు



**పెద్దపల్లి జూన్ 17(నిఘా న్యూస్)**
కాల్వశ్రీరాంపూర్ గ్రామంలోని హనుమాన్ భక్త మార్కండేయ ఆలయ ప్రథమ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొని స్వామివారి దర్శించుకున్న ఎమ్మెల్యే విజయ రమణారావు. ఈ సందర్భంగా శివపార్వతుల కళ్యాణోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన పెద్దపల్లి శాసనసభ్యులు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను సన్మానించిన పద్మశాలి కులస్తులు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, మాజీ జెడ్పిటిసి లంక సదయ్య , కాల్వ శ్రీరాంపురం మండల అధ్యక్షుడు గార్జనవేన సదయ్య, సబ్బని రాయమల్లు, అల్లంల దేవేందర్ బంగారు రమేష్ గీత రాజయ్య కార్యకర్తలు, భక్తులు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## జవహర్ నగర్‌లో ఘనంగా బక్రీద్ ప్రార్థనలు



**జవహర్‌నగర్ జూన్ 17 (నిఘా న్యూస్):** జవహర్ నగర్ మున్సిపల్ పరిధిలో గల ఆయా ఈద్గా లలో బక్రీద్ ఈదుల్ జూహ ప్రార్థనలు ప్రశాంతంగా జరిగినాయి. సోమవారం వెంకటేశ్వర కాలనీలోని పాత ఈద్గా లో ఇమామ్ ఎండి సాబేర్, ఎండి. ముజాఫ్ధా ఆలం, వికలాంగుల కాలనీలోని నయా ఈద్గాలో ముఫ్తీ జావేద్ మౌలానా సుల్తాన్ మౌలానా, అంబేద్కర్ నగర్ ఈద్గాలో హాపిజ్ ఎండి. ముఫ్తీ సర్వర్ సాబ్ , మల్కారం ఈద్గాలో ఇమామ్ షైబాజ్ ఆలం, ఫరానగర్ ఈద్గాలో ఇమామ్ ఎండి సాబిర్ అరుంధతి నగర్ ఈద్గా లో ఇమామ్ మాషక్ హుక్ జమ, వైయస్సార్ నగర్ డంపింగ్ యార్డ్ ఈద్గాలో హాఫిజ్ ఇమామ్ ముర్తుజా ఆలం సాబ్ సమక్షంలో ప్రార్థనలు జరిగాయి. ఈ కార్యక్రమంలో జవహర్ నగర్ ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ అధ్యక్షులు ఎండి పాషామియా కార్యదర్శి కాలేష అల్లా అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉండి మంచి జరిగేలా కరుణించాలని ప్రార్థించారు. హకీమ్ ఖాన్ సాబ్, షేక్ అహమద్, షేక్ షఫీ, ఎండి వహీద్, మౌలానా ఖాద్రి, మౌలానా, షేక్ ఇస్మాయిల్, షేక్ హబీబ్, టీ మస్తాన్, ఎండి యూసుఫ్ ఖాద్రి , ఉమర్ దరాస్, సయ్యద్ ముబషీర్ అలియాస్ అబ్బు, అఫ్జల్ ఖాన్, సయ్యద్, ఎండి మోహిత్, ఎండి సోహెల్, సలావుద్దీన్, అఫ్జల్, అఖ్తర్, ఎండి. ఉమర్ షరీఫ్, ఎండి నూరుద్దీన్ అలియాస్ అక్రమ్, అహ్మద్, డాక్టర్ యూసుఫ్, ఎండి మోయిన్, ఎండి కలీం, ఎండి నూరుద్దీన్ ఫారూఖ్, ఎండి షాబుద్దీన్ అలియాస్ అబ్బు, ఎండి కరమ్ ఖాన్, హసన్, ఎండి జావీద్ తదితరులు పాల్గొన్నారు.



జగిత్యాల జిల్లా ఇంచార్జ్, జిల్లా వైద్యాధికారి డాక్టర్ సమ్మిఉద్దీన్, డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ నీలారపు శ్రీనివాస్ లు సోమవారం ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ను తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారిద్దరూ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు పుష్పగుచ్ఛం అందజేశారు.

*– వేములవాడ జూన్ 17 (నిఘా న్యూస్)*

## బక్రీద్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్



**వేములవాడ జూన్ 17 (నిఘా న్యూస్)**
బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని వేములవాడ పట్టణంలో బక్రీద్ వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో హిందూ ముస్లిం భాయి భాయి లాగా ఉండి శాంతిని నెలకొల్పే విధంగా ఉండాలని అన్నారు. దేవుని పై విశ్వాసంతో సన్మార్గంలో జీవనం సాగించాలని బక్రీద్ మానవాళికి గొప్ప సందేశాన్ని ఇస్తుందన్నారు. బక్రీద్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు.

## జీవితం పరిపూర్ణత్వానికి భగవద్గీతను ఆశ్రయించాలి



**●శ్రీ విద్యా ప్రకాశానందగిరి స్వామి గీతా ప్రచార సంఘం అధ్యక్షులు డి.వి.రమణ**

**కర్నూలు జూన్ 17 (నిఘా న్యూస్):** భగవద్గీతను ఆశ్రయించుకుని సకల శాస్త్రాలు ఉన్నాయని, గీతను అధ్యయనం చేస్తే సకల శాస్త్రాలు అధ్యయనం చేసినట్లు అవుతుందని శ్రీ విద్యా ప్రకాశానందగిరి స్వామి గీతా ప్రచార సంఘం అధ్యక్షులు డి.వి.రమణ అన్నారు. కర్నూలు పట్టణం ఎన్.ఆర్.పేట, సంకల్బాగ్ లో వెలసిఉన్న శ్రీ గీతా ప్రచార ధామం నందు ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని భక్తులందరితో కలిసి సామూహికంగా సంపూర్ణ భగవద్గీత పారాయణం చేశారు. ఈ సందర్భంగా వారు భగవద్గీత ప్రాశస్త్యాన్ని గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ కళ్ళే వేణుగోపాల్ శర్మ మాట్లాడుతూ మానవ జీవితం పరమార్థం తెలుసుకోవాలంటే మానవుడిగా జన్మించిన ప్రతి వ్యక్తి భగవద్గీత చదివి తీరాలన్నారు. భగవద్గీత భగవంతుని అమృత వాణి అని, అది సాటి లేని సంపద అన్నారు. జీవితం పరిపూర్ణత్వం చెందాలంటే భగవద్గీతను ఆశ్రయించాలని రచయిత్రి, తరిగొండ వెంగమాంబ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షురాలు పసుపులేటి నీలిమ అన్నారు. ఈ కార్యక్రమంలో గీతా ప్రచార సంఘం కార్యదర్శులు సింహాద్రి రమేష్, ఎస్ రమేష్, ఇల్లూరి రమణ, మహాబలేష్, జగదీష్ , అనిల్,టి.నారాటి. నారాయణ, తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డితో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# త్యాగనిరతికి ప్రతీకగా బక్రీద్



**●షాద్ నగర్ ఈద్గాలో ఘనంగా బక్రీద్ వేడుకలు**

**షాద్ నగర్ జూన్ 17(నిఘా న్యూస్):** త్యాగనిరతికి ప్రతీకగా జరుపుకునే బక్రీద్ సందర్భంగా షాద్ నగర్ బీఆర్ఎస్ నేత, మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని ఫరూక్ నగర్ ఈద్గా వద్ద ముస్లిం సోదరులకు పండగ శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక మున్సిపల్ చైర్మన్ నరేందర్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మహమ్మద్ ఎజాజ్ (అడ్డు), పల్లె శ్రీనివాస్ రెడ్డి, సుధీర్, చీపిరి రవి యాదవ్ తదితరులు ఎమ్మెల్సీ వెంట ఉన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ దైవాజ్ఞను అనుసరించి సమాజ హితంకోరి ప్రతీ మానవుడు నిస్వార్థ సేవలను అందించాలనే సందేశం బక్రీద్ మనకు అందిస్తుందని కేసీఆర్ తెలిపారు. తమకు కలిగిన దాంట్లోంచి ఎంతో కొంత ఇతరులకు పంచడమనే దాతృత్వ స్వభావాన్ని బక్రీద్ పండుగ ద్వారా నేర్చుకోవాలని అన్నారు. ఎంతటి పేదవాడైన తోటి సోదరుడికి పేదవాడికి తప్పకుండా తనకు కలిగినంతలో దానం చేస్తాడని మానవతా దృక్పథంతో ఆదుకుంటాడని తెలిపారు. సమాజంలో దైవభక్తి ఒక్కటే ప్రశాంతతను కలిగిస్తుందని మిగతా ఏ విషయాలు ఆధ్యాత్మికత ముందు చిన్నవేనని ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతనతో వ్యవహరించాలని అప్పుడే సమాజంలో శాంతి సామరస్యాలు ఉంటాయన్నారు. టిఆర్ఎస్ పార్టీ తరఫున ప్రజలందరికీ ఆయన బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు.

# వేములవాడలో బక్రీద్ వేడుకలు



**వేములవాడ జూన్ 17 (నిఘా న్యూస్)**
బక్రీద్ పురస్కరించుకొని వేములవాడ పట్టణంలోని ఈద్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో హిందూ ముస్లిం భాయి భాయి లాగా ఉండి శాంతిని నెలకొల్పే విధంగా ఉండాలని ప్రార్థనలు నిర్వహించామని ముస్లిం మత పెద్దలు తెలియజేశారు.

## ఈద్గాలో ఎమ్మెల్యే ప్రార్థనలు



**పెద్దపెల్లి జూన్ 17 (నిఘా న్యూస్)**
పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని చందపల్లి సమీపంలోని ఈద్గా వద్ద ముస్లిం సోదరులను కలిసి అలయ్ భలయ్ చేసి వారికి బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ఈ సందర్భంగా మాట్లాడుతూ తమకు కలిగిన దాంట్లో ఎంతో కొంత ఇతరులకు పంచడమే దాతృత్వ స్వభావమని బక్రీద్ పండుగ ద్వారా మానవజాతి నేర్చుకోవాలన్నారు. బక్రీద్ పండుగను నిజమైన స్ఫూర్తితో జరుపుకోవడం వల్ల సమాజంలో శాంతి సమాధానం, ప్రమ కరుణ ఐక్యత నెలకొంటాయని ఆకాంక్షించారు. అనంతరం పెద్దపల్లి నియోజకవర్గ మైనారిటీ ప్రజలకు, తెలంగాణ రాష్ట్ర మైనారిటీ ప్రజలకు బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,మస్లిం మత పెద్దలు, ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## తూప్రాన్‌లో బిజెపి బంద్ విజయవంతం

**● బిజెపి నాయకుల ముందస్తు అరెస్టులు**



**తూప్రాన్ జూన్ 17 (నిఘా న్యూస్)**
భారతీయ జనతా పార్టీ మెదక్ జిల్లా బందు పిలుపుమేరకు తూప్రాన్ మున్సిపల్ బందు నిర్వహించడం జరిగింది. మున్సిపల్ శాఖ అధ్యక్షులు భూమన్నగారి జానకిరామ్ గౌడ్ ఆధ్వర్యంలో మెదక్ లో జరిగిన అల్లర్లపై నిరసిస్తూ పోతురాజుపల్లి నుండి నర్సాపూర్ చౌరస్తా వరకు బైక్ ర్యాలీ నిర్వహించి బందు నిర్వహించారు. అనంతరం తూప్రాన్ పోలీసులు బిజెపి నాయకులను బంధు నిర్వహించ వద్దని అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. వ్యాపారస్తులు దుకాణదారులు స్కూల్లు, పెట్రోల్ బంకులు స్వచ్ఛందంగా బంధు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## కుత్బుల్లాపూర్‌లో ఎమ్మెల్యే బక్రీద్ ప్రార్థనలు



**కుత్బుల్లాపూర్ జూన్ 17 (నిఘా న్యూస్)**
కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద నియోజకవర్గానికి చెందిన పలువురు మైనారిటీ నాయకులు కార్యకర్తలతో కలిసి ఎమ్మెల్యే కేపీ.వివేకానంద బక్రీద్ పండుగలో పాల్గొని ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ.వివేకానంద మాట్లాడుతూ అల్లాకు తన కొడుకును బలిచ్చేందుకు ఒక తండ్రి సన్నద్ధమవగా వారి త్యాగాలకు మెచ్చిన అల్లా కొడుకుకు బదులుగా ఒక బక్రీని బలివ్వమని తెలుపగా నాటి నుంచి బక్రీద్ పండుగ ప్రారంభమైందన్నారు ముస్లిం సోదరులు అత్యంత ఆనందోత్సవాల మధ్య తమను తాము అల్లాకు సమర్పించుకుంటూ పేదవారికి సహాయం చేస్తూ నిర్వహించుకునే పండుగలలో ఒకటి బక్రీద్. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని ముస్లిం సోదరులందరికీ బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గానికి చెందిన పలువురు మైనారిటీ నాయకులు కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీకి చెందిన సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



వేములవాడ నియోజకవర్గ బీజేపీ సీనియర్ నేత బండ మల్లేశం హర్యానా రాష్ట్ర పర్యటనలో భాగంగా రాజ్ భవన్‌లో హర్యానా రాష్ట్ర గవర్నర్ దత్తాత్రేయను కలిసి వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందించి శాలువాతో సత్కరించి, శ్రీ కృష్ణుడి మెమొంటో అందజేశారు.

*– వేములవాడ జూన్ 17 (నిఘా న్యూస్)*

## మహమ్మద్ ప్రవక్త త్యాగాన్ని స్మరించుకోవాలి

- మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



**వనపర్తి జూన్ 17(నిఘా న్యూస్) :** మహమ్మద్ ప్రవక్త త్యాగాన్ని స్మరించుకుంటూ కరుణ, ఐక్యత అలవర్చుకోవాలని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆకాంక్షించారు. బక్రీద్ పండుగ సందర్భంగా సోమవారం ముస్లిం సోదరులు, సోదరీమణులకు నిరంజన్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బక్రీద్ త్యాగానికి, కరుణకు, భక్తికి, విశ్వాసానికి ప్రతీక అని అన్నారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో పలుస రమేష్ గౌడ్, నందిమల్ల అశోక్, ఎండి. జమీల్, కురుమూర్తి యాదవ్, గంధం పరంజ్యోతి, జాత్రూ నాయక్, వేణు గోపాల్, నీలస్వామి, యుగంధర్ రెడ్డి, చిట్యాల రాము, తోట శ్రీను తదితరులు ఉన్నారు.

## ఫుట్ పాత్‌లను మొక్కలతో నింపాలి

- ఆక్రమణలకు చెక్ పెట్టాలి
- ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ డెవలప్మెంట్ కౌన్సిల్



**బాగ్ లింగంపల్లి జూన్ 17 (నిఘా న్యూస్):** హైదరాబాద్ మహా నగరంలో ఆక్రమణ చెరలో నలిగిపోతున్న ఫుట్ పాత్ లపై రెండు వరుసలు మొక్కలు నాటి వాటిని పరిరక్షించాలని ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ డెవలప్మెంట్ కౌన్సిల్ అధికారులకు విజ్ఞప్తి చేసింది. ఫుట్ పాత్‌ల ఆక్రమణలపై ఉదాసీనత కారణంగా నిజమైన ఫుట్పాత్ లబ్ధిదారులు అయిన పాదాచారులకు తీవ్ర నష్టం జరగడమేగాక ట్రాఫిక్ అంతరాయం జరుగుతోందని కౌన్సిల్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎస్సీహెచ్ రంగయ్య సోమవారం మీడియా సమావేశంలో ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాకాలం ప్రారంభం అయిన నేపథ్యంలో నగర వ్యాప్తంగా వేల కిలోమీటర్లు ఉన్న ఫుట్ పాత్ లపై తక్షణమే మొక్కలు నాటాలని ఆయన కోరారు. ఇప్పటికే ఉన్న చెట్లు అనేక సందర్భాల్లో కూలిపోతున్న నేపథ్యంలో వాటికి సమీపంలో కూడా మొక్కలు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు. దశబ్దాలుగా ఆక్రమణలతో ఉన్న ఫుట్ పాత్ లను కాపాడాల్సిన మున్సిపల్ విభాగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడంతో ఆక్రమణదారులు పెట్రేగిపోతున్నారని మండిపడ్డారు.



నల్లకుంట డివిజన్ బాయమ్మ గల్లీలో ప్యాచ్ వర్క్ పనులను కార్పొరేటర్ వై. అమృత సోమవారం పరిశీలించారు. స్థానిక బీరప్ప గుడి వద్ద జరుగుతున్న పనులను ఆమె పరిశీలించి పనులు నాణ్యత పాటించాలని ఆదేశించారు. రూ. ఐదు లక్షలతో ఈ పనులు చేస్తున్నట్లు కార్పొరేటర్ తెలిపారు.

*– నల్లకుంట జూన్ 17(నిఘా న్యూస్)*

## జిడిపి పాయింట్లలో చెత్త వేయవద్దు

- ప్రజలకు అవగాహన కల్పిస్తున్న కార్పొరేటర్



**నల్లకుంట జూన్ 17(నిఘాన్యూస్):** నల్లకుంట డివిజన్ నరసింహ బస్తి రైల్వే బ్రిడ్జి వద్ద ఉన్న ఓపెన్ పాయింట్లు(జిడిపి) చెత్త వేయకుండా స్థానిక కార్పొరేటర్ వై. అమృత ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. ఇందులో భాగంగా అక్కడ చెత్త వేయవద్దని.. ఒకవేళ చెత్త వేస్తే జరిమానా విధించడం జరుగుతుందని తెలిపే బోర్డును కార్పొరేటర్ ఏర్పాటు చేయించారు. ఇటీవల బ్యానర్ పెడితే దాని తొలగించడంతో గోడకు శాశ్వతంగా ఉండేలా బోర్డును రాయించారు. ఈ పనులను సోమవారం ఆమె పరిశీలించి తగిన ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కేజే బాబు, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్‌లో బక్రీద్ ప్రార్థనలు



**ఏ ఎస్ రావు నగర్, జూన్ 17( నిఘా న్యూస్):** బక్రీద్ పర్వదినం సందర్భంగా కాప్రా మజీద్‌లో జరిగిన ప్రార్థనల్లో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి మాట్లాడుతూ త్యాగం, సహనం, ఐకమత్యానికి ప్రతీకగా బక్రీద్ నిలుస్తోంది అని దైవ ప్రవక్త ఇబ్రహీం స్ఫూర్తితో ప్రజలు సత్యం, న్యాయం,ధర్మం, త్యాగం, సహనం, పరోపకారం, బాధ్యతాభావం అలవరచుకోవాలని ఆయన కోరారు. దేవుడి దయతో ప్రజలందరూ ఆరోగ్యాలు, సుఖ శాంతులుతో జీవించాలని ఆయన ఆకాంక్షించారు. ప్రజలందరికీ అల్లా ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఉప్పల్ నియోజకవర్గంలో ఎల్లప్పుడూ మత సామరస్యం వెల్లివిరియాలన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరి సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ బి ఆర్ ఎస్ పార్టీ మైనార్టీ సెల్ ప్రెసిడెంట్ బద్రుద్దిన్ , బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు బైరీ నవీన్ గౌడ్, రహీమ్ ముస్లిం పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# యోగ సంపూర్ణ ఆరోగ్యానికి చిరునామా

- పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ మేగా ర్యాలీ



**ఖమ్మం టౌన్ జూన్ 17 (నిఘా న్యూస్):** నేటి ఆధునిక జీవన విధానానికి అలవాటు పడిన ప్రజలు అనేక అనారోగ్యాలకు గురవుతున్నారని. వీటన్నిటికీ సంపూర్ణ పరిష్కారమే యోగా అని వయసుతో నిమిత్తం లేకుండా ప్రతి ఒక్కరు యోగా చేయాలని పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ రాకం శ్యామ్ బాబు, కార్యదర్శి కొండమీద వెంకట్, కార్మిక నేత మంద వెంకటేశ్వర్లు, పాదం యోగా నిపుణులు సంధ్యా తెలిపారు. పెవిలియన్ గ్రౌండ్‌లో సోమవారం 10వ అంతర్జాతీయ యోగ దినోత్సవం సందర్భంగా వాకర్స్ అస్సోసియేషన్ పాదం యోగ ఆర్గనైజేషన్ ఏర్పాటు చేసిన ఉచిత యోగ శిక్షణా నేపథ్యంలో ఆరోగ్యం పట్ల అవగాహన కలిగించేందుకు పెవిలియన్ గ్రౌండ్ నుండి పాత బస్టాండ్ వరకు పెద్ద సంఖ్యలో నడక సాదకులు కరాటే శిక్షణ పొందుతున్న చిన్నారులతో కలిసి మేగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ అంతర్జాతీయ యోగ దినోత్సవము ప్రతి సంవత్సరం జూన్ 21 న జరుపుకుంటారని తెలిపారు. 2014 సెప్టెంబరు 27న భారత ప్రధాని నరేంద్రమోడి ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం ప్రతి సంవత్సరం జూన్ 21న జరుపుకొనుట కోసం ప్రతిపాదన చేశారని. ఈ తీర్మానానికి 193 ఐరాస ప్రతినిధులలో 175 మంది మద్దతు ఇచ్చారని భద్రతా కమిషన్‌లో శాశ్వత సభ్యులుగాఉన్న అమెరికా,ఇంగ్లాండ్,చైనా,ఫ్రాన్స్ , రష్యా వంటి దేశాలు కూడా ఈ తీర్మానానికి సహ ప్రతినిధులు. విస్తృతమైన చర్చల తరువాత డిసెంబర్ 2014 లో ఆమోదించ బడిందన్నారు. 2015 జూన్ 21 న, మొదటి అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ప్రపంచ వ్యాప్తంగా జరుపుకున్నారు.జూన్ 21నే యోగా దినోత్సవం జరుపుకోవడానికి గల కారణం జూన్ 21 ఉత్తరార్ధగోళంలో అత్యధిక పగటి సమయం ఉన్న రోజు.ప్రపంచంలోని పలు ప్రాంతాల్లో ఆ రోజుకు ప్రత్యేకత కూడా ఉంటుందని. ఎక్కువ పగటి సమయం ఉన్న రోజుగా గుర్తింపు పొందడంతో అదే రోజును అంతర్జాతీయ యోగా దినోత్సవంగా జరుపుకోవాలని ఐక్యరాజ్యసమితి భారత ప్రధానికి సూచనలు చేసిందని తెలిపారు. అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమాలు ప్రపంచ వ్యాప్తంగా మొదటి అంతర్జాతీయ యోగా దినోత్సవం 2015 జూన్ 21న నిర్వహించిందన్నారు. భారతదేశంలో ప్రధాని నరేంద్ర మోడీ న్యూఢిల్లీలోని రాజ్‌పథ్‌లో నిర్వహించారు. ఆ వేడుకలకు చాలా దేశాలకు చెందిన నేతలు, ప్రజాప్రతినిధులు హాజరయ్యారని. 84 దేశాల నుంచి వచ్చిన నేతలతో పాటు మొత్తం 35,985 మంది యోగా చేసి రెండు గిన్నిస్ రికార్డులను నెలకొల్పారని కొనియాడారు. అప్పటి నుండి ప్రతి సంవత్సరం భారతదేశంలోని, ప్రపంచంలోని నగరాల్లో ఇలాంటి కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో పాదం యోగ నిపుణులు శోభాదేవి,మమత, అర్వపల్లి నిరంజన్, దామోదర్ రెడ్డి, నర్సింహారావు,రామనాదం, వెంకట్ బాబు, శౌంటీ వెంకట్,అంబాళ్ళ వెంకటేశ్వర్లు,శ్రీకాంత్, లక్ష్మణ్ రావు, శ్రీకాంత్, రమేష్,మంగ,పద్మ, తోటపల్లి కాశ్వీ, తెలంగాణ పోలీస్ ట్రైనర్ ఎం.బాబు, తదితరులు పాల్గొన్నారు.

# టిఫిన్ సెంటర్ ముందు అక్రమ పార్కింగ్

- నల్లకుంట బాయమ్మగల్లీలో ట్రాఫిక్ జామ్
- పట్టించుకోని ట్రాఫిక్ పోలీసులు



**నల్లకుంట జూన్ 17(నిఘా న్యూస్) :** నల్లకుంట డివిజన్ లోని బాయమ్మగల్లీ నుండి రైల్వే ట్రాక్ వెళ్లే దారిలో ఉన్న టిఫిన్ సెంటర్ ముందు వాహనాల అక్రమ పార్కింగ్ పెరిగిపోయి ట్రాఫిక్ రాకపోకలకు తీవ్ర ఇబ్బందిగా మారిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. స్థానిక బీరప్ప దేవాలయానికి సమీపంలో ఉన్న ఈ టిఫిన్ సెంటర్ ముందు ఉదయం వేళల్లో రోడ్డుపై అక్రమ పార్కింగ్ పెరిగిపోయిందని వారు తెలిపారు. టిఫిన్ తినడానికి వచ్చేవారు, టిఫిన్లు కొనడానికి వచ్చేవారు తమ వాహనాలను రోడ్డుపై ఇష్టానుసారం పార్క్ చేస్తుండడంతో ఇతర వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందిగా మారిందని స్థానికులు తెలిపారు. పలు సందర్భాల్లో తమ వాహనాలు సైతం ఇండ్లలోంచి బయటకు తీయలేని పరిస్థితులు నెలకొంటున్నాయని వారు పేర్కొన్నారు. ఈ విషయమై టిఫిన్ సెంటర్ యాజమాన్యం దృష్టికి తీసుకువెళ్తే పట్టించుకోవడంలేదని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. అక్రమ పార్కింగ్ విషయమై నల్లకుంట లా అండ్ ఆర్డర్ పోలీసులు, ట్రాఫిక్ పోలీసుల దృష్టికి తీసుకెళ్లిన వారు సైతం ఇలాంటి చర్యలు తీసుకోవడం లేదని వారు గుర్తు చేశారు. ఇప్పటికైనా పోలీస్ ఉన్నతాధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని వారి విజ్ఞప్తి చేస్తున్నారు.

# విద్యాశాఖ మంత్రిని నియమించండి

- ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కార్తీక్



**ఉప్పల్ జూన్ 17(నిఘా న్యూస్)**
కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు గడుస్తున్నా తెలంగాణ రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రిని నియమించక పోవడాన్ని ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కార్తీక్ తప్పుపట్టారు. విద్యా సంవత్సరం ప్రారంభమై రోజులు గడుస్తున్నా ప్రభుత్వ పాఠశాలల్లో కనీస మౌలిక వసతులు కల్పించడంలో ప్రభుత్వం విఫమైందన్నారు. కార్పొరేట్ ప్రైవేటు పాఠశాలల్లో, కళాశాలల యాజమాన్యలు ఫీజుల పేరిట లక్షల్లో వసూళ్లు చేస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్న తీరును వారు తప్పుపట్టారు. విద్యకు పెద్దపీట వేస్తున్నాం అంటూ కాంగ్రెస్ నాయకులు ప్రగల్భాలు పలుకుతున్నారే తప్ప విద్యాశాఖకు ఒక మంత్రిని నియమించుకోవాలని సోయి కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదని వారు మండి పడ్డారు. కార్పొరేట్ ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలతో కుమ్మకైన విద్యాశాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలన్నారు .

## పెబ్బేరులో ఘనంగా బక్రీద్ వేడుకలు



**పెబ్బేరు జూన్17 (నిఘా న్యూస్)**
పెబ్బేరు మున్సిపల్ పరిధిలో బక్రీద్ పర్వదిన వేడుకలు ముస్లిం మైనారిటీ పెద్దల ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా జరిగాయి. అలాగే మండలంలోని గ్రామాల్లో పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. పెబ్బేరు పట్టణంలో ఉదయం జామియా మజీద్ వద్దకు ఊరేగింపుగా వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ప్రత్యేక ప్రార్థనల అనంతరం ధార్మికో ఉపన్యాసం చేశారు. దైవ ప్రవక్త ఇబ్రహీం మహెూన్నత త్యాగాన్ని స్మరించుకుంటూ బక్రీద్ పండుగను జరుపుకుంటున్నారన్నారు. త్యాగ నిరతికి బక్రీద్ పండుగ నిదర్శనమని అన్నారు.ధనిక, పేద అన్న తారతమ్యం లేకుండా రాగద్వేషాలకు అతీతంగా మైనారిటీలందరూ భక్తిశ్రద్ధలతో ఈ పండుగను జరుపుకుంటున్నట్లు తెలిపారు.ప్రతి ఒక్కరూ దాన గుణం,సేవాగుణం అలవర్చుకోవాలని చెప్పారు.పండుగ సందర్భంగా ముస్లిం సోదరులు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకుంటూ, బంధుమిత్రులతో సంతోషంగా గడిపారు.బక్రీద్ విశిష్టతలో భాగమైన ఖుర్బానీ ని చుట్టుపక్కల వారికి దానంగా అందజేశారు.కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు యువకులు పాల్గొన్నారు.

# ప్రయాణికులకు సౌకర్యం కల్పించడమే లక్ష్యం

- ఎమ్మెల్యే బి. మనోహర్ రెడ్డి



**తాండూరు జూన్ 17 (నిఘా న్యూస్):** ప్రయాణికులకు సౌకర్యం కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే బి. మనోహర్ రెడ్డి వెల్లడించారు. తాండూరు ఆర్టీసీ డిపో నుండి యాలాల, దేవనుర్ మీదుగా కొత్తూరు గ్రామానికి వెళ్లడానికి నూతన బస్సు సర్వీస్ ను ఎమ్మెల్యే బి. మనోహర్ రెడ్డి ఆర్టీసీ డిపో మేనేజర్ సమతతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రయాణికులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఉండేందుకు తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## మంత్రి శ్రీధర్ బాబును కలిసిన ముప్పిడి నవీన్



**సికింద్రాబాద్ జూన్17 (నిఘా న్యూస్) :** రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబును దళిత చైతన్య సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ముప్పిడి నవీన్ కుమార్ మాదిగ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారికి పుష్పగుచ్చం ఇచ్చి అభినందనలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలోనే దళితులకు న్యాయం జరుగుతుందని ఈ సందర్భంగా ముప్పిడి నవీన్ కుమార్ ఆశాభవం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో శేషు,కార్తీక్,రమేష్ పవన్,రాజు శీను,పావని,రాజేష్,శేఖర్ తదితరులు ఉన్నారు.

# రామంతపూర్‌లో పర్యటించిన ఎమ్మెల్యే



**రామంతపూర్ జూన్ 17(నిఘా న్యూస్)**
రామాంతపూర్ డివిజన్ పరిధిలోని సత్యానగర్ ,రవిందర్ రెడ్డి నగర్,లక్ష్మి శ్రీకాంత్ నగర్,శ్రీనగర్ కాలనీలలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సోమవారం పర్యటించారు. డివిజన్ పరిదిలోని కొత్తగా ఏర్పడ్డ పలు కాలనీలలో సరైన రోడ్లు ,డ్రైనేజీ,పైపులైన్లు,మంచినీరు కనీస సౌకర్యాలు లేక ఇబ్బంది పడుతున్నామని కాలనీ వాసులు ఎమ్మెల్యేకు సమస్యలను తెలిపారు. అనంతరం సమస్యలపై ఎమ్మెల్యేకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ముఖ్యంగా కాలనీ లలో డ్రైనేజ్ పైపులైన్ రోడ్లు తాగునీరు సమస్యలను పరిష్కరించటంతో పాటు,పారిశుద్ధ నిర్వహణ మెరుగు పరిచేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. వర్షాలతో ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని ,కాలనీ లో సమస్యలు ఉంటే తన దృష్టికి తిసుకువస్తే వెంటనె పరిష్కరించేందుకు చర్యలు తిసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు గంథం నాగేశ్వరావు,శంకర్ సూరం శంకర్,మహేందర్ ,సంధ్య లక్ష్మి సాగర్ ప్రశాంత్ గౌడ్ మందపాటి శ్రీనివాస్ రెడ్డి మద్దురి శ్రీనివాస్,విజయలక్ష్మి ,ముత్యాల మధు,ప్రవీణ్ ,సంతోష్, కాలనీ వాసులు కృష్ణ రెడ్డి ,వెంకట చారి ,సతీష్, పండు ,సోమయ్య ,రమేష్ ,ధనుంజయ్ ,సిద్ధిరాములు తదితరులు పాల్గోన్నారు.

# భాగస్వామ్య పక్షాల ఆధారంతోనే బిజెపి ప్రభుత్వం






- కార్మిక వర్గం ఐక్యంగా పోరాడితేనే హక్కులు సాధ్యం
- సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పి.జయలక్ష్మి

**వనపర్తి జూన్ 17(నిఘా న్యూస్):** ఎన్డీఏ భాగస్వామ్య పక్షాలపై ఆధార పడి కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పాటు చేసిందని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పి. జయలక్ష్మి అన్నారు. సోమవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని శ్రీనిక బంకెట్ హాల్లో సిఐటియు జిల్లా ట్రేడ్ యూనియన్ శిక్షణ తరగతులు రెండవ రోజు విజయవంతంగా మూగిశాయి. శిక్షణా తరగతుల్లో వర్తమాన రాజకీయాలు-కులం, మతం-సిఐటియు అవగాహన అనే అంశంపై ఆమె ప్రసంగించారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వానికి 240 సీట్లు మాత్రమే వచ్చాయని, గత 2019 ఎన్నికల్లో 303 సీట్లు సాధించిన బిజెపి నేడు 63 సీట్లు తగ్గాయని ఆమె గుర్తు చేశారు. ఎన్డీఏ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను వెనక్కి తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. కులం పుట్టకతో వస్తుందని, కులం పేరు మీద కార్మిక వర్గం విడిపోరాదని, దళితులపై నేటికీ అంటరానితనం, కులవివక్ష కొనసాగుతున్నదని, దీనికి వ్యతిరేకంగా సిఐటియు ఉద్యమించాలని ఆమె పిలుపు నిచ్చారు. కార్మిక వర్గం అంతా ఐక్యంగా పోరాడినప్పుడే మన హక్కులు సాధించబడతాయని, కులం పేరుతో సంఘాలు విడిపోరాదని అన్నారు. మతం వ్యక్తిగతమని, భారతదేశం భిన్నత్వంలో ఏకత్వంగా జీవిస్తున్నారని, అనేక మతాలకు భారతదేశం నిలయమని చెప్పారు. ఈ దేశంలో హిందువులు, ముస్లింలు, క్రైస్తవులు, బౌద్ధులు, సిక్కులు, పార్సీలు తదితర అనేక మతాలు ఆచరిస్తున్న వాళ్ళు ఉన్నారని, వారికి ఇష్టమైన మతాన్ని వాళ్ల ఆచరించవచ్చని, కానీ బిజెపి, ఆర్ఎస్ఎస్, సాంగ్ పరివార్ హిందూ, ముస్లింల పేరుతో ప్రజలను, కార్మికులను విడదీయాలని ప్రయత్నం చేస్తున్నదని ఆమె అన్నారు. మతం పేరుతో విడిపోరాదని, మైనార్టీ మతస్తులను రెచ్చగొట్టి హిందూ ముస్లింల ఘర్షణలు జరిగితే ఓట్లు వస్తాయని బిజెపి అనేక పాట్లు పడుతుందని విమర్శించారు. భారత రాజ్యాంగం లౌకిక రాజ్యాంగం అని, లౌకిక రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వివిధ కార్మిక సంఘాలు సిఐటియు విశిష్టత అనే అంశంపై సిఐటియు వనపర్తి జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు ప్రసంగించారు. దేశంలో స్వతంత్ర ఉద్యమంలో ఐక్య కార్మిక ఉద్యమం బలమైన పోరాటాల నిర్మించిందని, స్వాతంత్ర ఉద్యమంలో కీలకపాత్ర పోషించిందని చెప్పారు. ఈ శిక్షణా తరగతులకు సిఐటియు జిల్లా అధ్యక్షులు మండ్ల రాజు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్, కే.సునీత, జిల్లా సహాయ కార్యదర్శి ఆర్ఎన్. రమేష్, గంధ మదన్ బుచ్చమ్మ, శారద, బుచ్చన్న, జ్యోతి, నారాయణమ్మ, భాగ్యమ్మ, శివమ్మ, బాబు సాగర్, కావలి ఆంజనేయులు, రంగస్వామి, మద్దిలేటి, వివిధ సంఘాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కుట్టు మిషన్ శిక్షణ ప్రారంభం

- కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు



**రామంతపూర్ జూన్ 17(నిఘా న్యూస్)**
ఓల్డ్ రామంతపూర్ లోని అంబేద్కర్ కమిటీ హాల్ లో ఉచిత కుట్టు మిషన్ కార్యక్రమాన్ని రామంతపూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు స్వశక్తితో ముందుకెళ్లాలని కుట్టు మిషన్ నేర్చుకోవడం వల్ల మహిళలకు ఎంతో ఉపయోగకరంగాను వాళ్లు ఎవరిపై ఆధారపడకుండా సొంతంగా పనిచేసుకుంటూ డబ్బులు సంపాదించొచ్చు అనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అంబేద్కర్ కమ్యూనిటీ హాల్లో ఏర్పాటు చేసినందుకు కార్పొరేటర్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఉచిత కుట్టుమిషన్ తరగతులను వనిత జీవన్ సంస్థ ఆధ్వర్యంలో ఆకుల సుభాషిని నేతృత్వంలో శిక్షణ తరగతులు జరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం అధ్యక్షులు జంగయ్య, బొడ్డుపల్లి ఆనంద్, కొంగర శ్రీనివాస్, అల్లాడి నిరంజన్ గౌడ్, రాపోలు శ్రీనివాస్, డప్పు అంజయ్య, మల్లికార్జున్, ట్రైనింగ్ టీచర్ శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

## గోశాల యోగశాల స్థలానికి సహకారం

- కలెక్టర్‌కు విజ్ఞప్తి చేస్తానని భరోసా ఇచ్చిన ఎమ్మెల్యే



**చిలుకానగర్ జూన్ 17 (నిఘా న్యూస్)**
తపస్య ఫౌండేషన్ ఉప్పల్ ఆచార్యవేద సింధు , బొల్లా విజయ్ కుమార్‌లతో కలిసి ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి కి గోశాల, యోగశాల కు ప్రభుత్వ స్థలం కేటాయించాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కి వినతి పత్రం అందజేశారు. ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సానుకూలంగా స్పందిస్తూ వెంటనే తన లెటర్ హెడ్ ద్వారా కలెక్టర్ కి దరఖాస్తు చేస్తానని, ప్రభుత్వం స్థలం కేటాయించే విధంగా ప్రయత్నం చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో మహేందర్ జైస్వాల్, పత్తిపాక లక్ష్మణ్, గంగాధర్ మహాజన్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను పరిశీలించిన కార్పొరేటర్



**ఉప్పల్ జూన్ 17(నిఘా న్యూస్)**
ఉప్పల్ డివిజన్‌లో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను కార్పొరేటర్ రజిత రెడ్డి పరిశీలించారు. సోమవారం ఉప్పల్ కుమ్మరిబస్తీలో 30లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను చేపట్టారు. దీంతో ఆమె మున్సిపల్ అధికారులు, కాలనీవాసులతో కలిసి పనులను పర్యవేక్షించారు. పనుల నాణ్యతలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని అధికారులకు సూచించారు. కుమ్మరి బస్తిలో డ్రైనేజీ సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టినట్టుగా తెలిపారు. కార్యక్రమంలో గుమ్మడేల్లి శంకరయ్య గుమ్మడేల్లి కృష్ణ గుమ్మడేల్లి బుల్లెట్ కృష్ణ మీనంపల్లి ఆండాలు సల్ల ప్రభాకర్ రెడ్డి మాశెట్టి రాఘవేందర్ పొట్లూరి వెంకటేష్. గుమ్మడేల్లి లక్ష్మణ్ గుమ్మడేల్లి సురేష్ ,గుమ్మడేల్లి రాజు గుమ్మడేల్లి రాజేందర్ గుమ్మడేల్లి బాలకిషోర్ గుమ్మడేల్లి ఉదయ్ కన్నమైనా బలరాజ్.శేఖర్ ,కాన్నమైన నరేష్.సాయి తీగ గిరి బాలు పాల్గొన్నారు.

## గృహజ్యోతి పథకం వెంటనే అమలు చేయాలి

- బిజెపి నాయకులు పోలోజు సంతోష్



**చిగురుమామిడి జూన్ 17 (నిఘా న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఏర్పాటు చేసిన ప్రజా పాలన కార్యక్రమంలో ఆరు గ్యారెంటీలకు నమోదు చేసుకున్న కూడా అధికారులు నిర్లక్ష్యం వలన దాదాపు వంద కుటుంబాల దరఖాస్తులను ఆన్ లైన్ చేయక పోవడం వలన ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహ జ్యోతి రెండు వందల యూనిట్ల లోపు ఉచిత విద్యుత్తు పథకం అమలు కాక పోవడంతో గత మూడు నెలలుగా అర్హులైనటువంటి పేదలు కరెంటు బిల్లులు చెల్లిస్తున్నారని బిజెపి నాయకులు పూలను సంతోష్ ఆరోపించారు. ఇప్పటికైనా మంత్రి ఈ సమస్య పైన ప్రత్యేక దృష్టి పెట్టిన వెంటనే అధికారులతో సర్వే చేసి అర్హులకు గృహజ్యోతి పథకం అమలు అదేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. గత మూడు నెలలుగా వారు చెల్లించినటువంటి కరెంటు బిల్లులను తిరిగి వారికి ఇప్పించాలన్నారు. లేనిపక్షంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో బాధితుల పక్షాన పోరాటం చేస్తామని తెలియజేశారు.

## మెరుగైన వైద్యానికి ఆర్థిక చేయూత



**ముస్తాబాద్ జూన్ 17(నిఘా న్యూస్)**
రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామానికి చెందిన పుట్ట చంద్రయ్య మెదడు వాపు వ్యాధితో బాధపడుతు గత పదిహేను రోజులుగా నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.వారిది పేద కుటుంబం కావడంతో ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న విషయం తెలియగానే ఎన్ఆర్ ఐ సెల్ జిల్లా అధ్యక్షుడు తోట ధర్మేందర్ కేకే మహేందర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు.వారు వెంటనే స్పందించి మంత్రి పోన్నం ప్రభాకర్ గౌడ్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సహకారంతో రెండు లక్షల పదివేల రూపాయల ఎల్ఓసి ని ఇప్పించడం జరిగింది.ధర్మేందర్ జంగ రాజు బాధిత కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

## స్మశాన వాటికలో యువకుడి ఆత్మహత్య



**మేడ్చల్ జూన్ 17(నిఘా న్యూస్)**
కుటుంబ కలహాలతో ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బోరం కోలా సంతోష్ అనే 25 సంవత్సరాల యువకుడు ప్రైవేట్ ఉద్యోగం చేస్తూ గౌడవెల్లిలో తన భార్యతో కలిసి నివాసం ఉంటున్నాడు. ఆదివారం రాత్రి తన భార్యతో గొడవపడి ఇంటి నుండి బయటకు వెళ్ళిపోయాడు. ఈరోజు ఉదయం స్థానిక రెడ్డి స్మశాన వాటికలోని ఓ చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మేడ్చల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## త్యాగానికి ప్రతీక బక్రీద్

- ఎమ్మెల్యే వంశీకృష్ణ



**విశాఖపట్నం జూన్ 17 (నిఘా న్యూస్)**
విశాఖ దక్షిణ నియోజకవర్గం పరిధిలోని కోటవీధి ఈద్ గాహ్ వద్ద బక్రీద్ సందర్భంగా ముస్లిం సోదరులతో కలిసి సోమవారం సామూహిక నమాజ్ లో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ పాల్గొన్నారు. త్యాగం సహనం ఈ పండుగ ద్వారా అందించే మంచి సందేశం అన్నారు.ఇబ్రహీం మహోన్నత త్యాగాన్ని స్మరించుకుంటూ భక్తిశ్రద్ధలతో పండుగ ఆనందంగా జరుపుకుంటున్నారన్నారు. అల్లా ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని ఆకాంక్షించారు.

## పోషక విలువల ఆహారంతోనే బాలింతల ఆరోగ్యం

- ప్రసూతి వైద్య నిపుణులు డాక్టర్ సరిత



**వికారాబాద్ జూన్ 17 (నిఘా న్యూస్):** మహిళా గర్భవతి అయినప్పటి నుండి ప్రసవం అయ్యేవరకు పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవడం ఎంత అవసరమో, ప్రసవ అనంతరం బాలింతలకు సైతం పోషక విలువలు కలిగిన ఆహారం అంతే అవసరమని ప్రసూతి వైద్య నిపుణులు డాక్టర్ సరిత వెల్లడించారు. బాలింత రోజుకు మూడు పూటలు పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకుంటూ, రోజుకు రెండు పూటలా అల్పాహారం తప్పనిసరి తీసుకోవాలన్నారు. నీరు అధిక మోతాదులో త్రాగడం అలవాటు చేసుకోవాలని వెల్లడించారు. అదేవిధంగా డాక్టర్లు సూచించిన ఐరన్ మాత్రలు, కాల్షియం మాత్రలతో పాటు డాక్టర్లు సూచించిన తదితర ఔషధాలు తీసుకుంటేనే తల్లి శిశువు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని వెల్లడించారు. తల్లి పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకుంటేనే, శిశువుకు తల్లిపాలు సమృద్ధిగా అందుతాయని తెలిపారు. ఈ సందర్భంగా ప్రసూతి వైద్య నిపుణులు డాక్టర్ సరిత మాట్లాడుతూ వికారాబాద్ జిల్లా కేంద్రంలోని జనరల్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఆసుపత్రి సూపరింటెండెంట్, ప్రొఫెసర్ డాక్టర్ రామచంద్రయ్య ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు నాణ్యమైన వైద్య సేవలు అందించి, సుఖప్రసవాలు చేయడం జరుగుతుందని వివరించారు. అదేవిధంగా బాలింతలకు, నవజాత శిశువులకు మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు. ప్రసవానంతరం బాలింతలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించవలసి ఉంటుందని పేర్కొన్నారు. రక్తస్రావం అవుతుంటే డాక్టర్లను సంప్రదించి వైద్య సేవలు పొందాలన్నారు. నాటు వైద్యం జోలికి పోకూడదని సూచించారు. బాలింత ఆరోగ్య నియమావళిలో భాగంగా తీసుకోవలసిన ఆరోగ్య జాగ్రత్తలను వివరించారు. అయిదు, అయిదు,అయిదు పద్ధతి పాటించాలన్నారు. ప్రసవ అనంతరం ఐదు రోజులు మంచం పైన పడుకుని శిశువు సంరక్షణ చూసుకుంటూ విశ్రాంతి తీసుకోవాలన్నారు. మళ్లీ ఐదు రోజులు చిన్న చిన్న పనులు చేసుకుంటూ మంచం పైన విశ్రాంతి తీసుకోవాలని తెలిపారు. తిరిగి ఐదు రోజులు మంచం పైన విశ్రాంతి తీసుకుంటూ ఇంటి పనులలో భాగంగా చిన్నపాటి పనులు చేసుకోవచ్చని చెప్పారు. బాలింత 40 రోజులపాటు శిశువు సంరక్షణ చూసుకుంటూ విశ్రాంతి తీసుకోవడం ఉత్తమమని హితవు పలికారు. శిశువు సంరక్షణలో భాగంగా నవజాత శిశువు పుట్టిన వెంబడే తల్లి ముర్రుపాలు పట్టించాలని సూచించారు. సమయానుసారంగా శిశువుకు తల్లిపాలు పట్టించడం విస్మరించకూడదని సూచించారు. శిశువుకు తల్లిపాలు పట్టించేటప్పుడు పడుకోబెట్టి పాలు పట్టించరాదని హెచ్చరించారు. తల్లి వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ, హుషారుగా ఉంటూ శిశువుకు తల్లిపాలు పట్టించాలని పునరుద్ఘాటించారు. బయటి ఆహారం తీసుకోకూడదని హెచ్చరించారు. బాలింతలు పైన సూచించిన ఆరోగ్య జాగ్రత్తలు పాటిస్తే తల్లి శిశువు సంపూర్ణ ఆరోగ్యంతో ఉండడంతో పాటు, భవిష్యత్తులో ఎలాంటి అనారోగ్య సమస్యలు దరిచేరవని భరోసా కల్పించారు. బాలింతలు అందరూ ఆరోగ్య నియమావళి పాటించి తల్లి నవజాత శిశువు ఆరోగ్యంగా ఉంటారని ఆకాంక్షించారు.


## త్యాగానికి, సామరస్యానికి ప్రతీక బక్రీద్

- ప్రజాస్వామ్యాన్ని ఖూని చేసే కుట్రలను సమిష్టిగా ఎదుర్కొందాం
- సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి కూనంనేని



**కొత్తగూడెం జూన్ 17(నిఘా న్యూస్):** త్యాగానికి, సామరస్యానికి ప్రతీక బక్రీద్ పండుగ అని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. బక్రీద్ పండుగను పురస్కరించుకొని సోమవారం పట్టణ పరిధిలోని బొడగుట్ట, రుద్రంపూర్ ఈద్గా, మసీదుల్లో జరిగిన ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ముస్లిం సోదరులకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ ప్రజాస్వామ్య భారత దేశంలో అన్ని పండుగలకు కులమతాలకతీతంగా జరుపుకోవడం హర్షణీయమన్నారు. రాగద్వేశాలు వీడనాడి ప్రతి ఒక్కరు సామరస్యా భావాలతో కలిసి మెలిసి జీవించాలని తద్వారా సమాజంలో శాంతిని నెలకొల్పాలన్నారు. పేద, ధనిక తారాత్యమ లేకుండా పండుగ ఉత్సవాలను అందరూ జరుపుకోవాలని, పండుగలు జరుపుకునే స్థితిలో లేని పేదలకు తమవంతు కర్తవ్యంగా తోడ్పాటును అందించి పండుగ వేడుకల్లో భాగస్వామ్యం చేయడం అభినందనీయమన్నారు. కేంద్రంలోని మోడీ సర్కార్ ముస్లిం మైనార్టీలను దేశద్రోహులుగా ముద్రిస్తూ వెలివేసే కుట్రలకు పాల్పడుతోందన్నారు. కులాలు, మతాల మధ్య చిచ్చుపెట్టి పబ్బంగడుపుకునే నీచ రాజకీయాలకు పాల్పడుతోందని, ఈ కుయుక్తులను కలిసికట్టుగా తిప్పికొట్టాలని, 3.0 మోడీ ప్రభుత్వంతో మరింత ప్రమాదం ఏర్పడబోతున్న పరిస్థితిలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు.కూనంనేని వెంట సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె.సాబీర్ పాషా, ముస్లీం మైనార్టీ నాయకులు, పెద్దలు నయిమ్ ఖురేషి, ఫారూఖ్ యజ్దాని, అమీర్, అన్వర్, సాదికుల్లా హుస్సేన్, ఖలీల్, ఖమర్, ఇబ్రహీం, అయూబ్, ఇక్బల్, అబ్దుల్ రబ్, గౌస్, షమీఉల్లా, బషీర్, ఆబిద్, యాసిన్,ఇస్మాయిల్,సిపిఐ జిల్లా నాయకులు కంచర్ల జమలయ్య, భూక్యా శ్రీనివాస్, ఎండి. యూసుఫ్, జహీర్, ఇర్ఫాన్,తదితరులు పాల్గొన్నారు.

## శిక్షణ తరగతులను జయప్రదం చేయండి



**పాలేరు జూన్ 17 (నిఘా న్యూస్)**
ఈనెల 21, 22 తేదీల్లో జరిగే సిపిఎం పార్టీ మండల స్థాయి రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను, పిలుపునిచ్చారు. తిరుమలాయపాలెం మండలం కేంద్రం లో సిపిఎం పార్టీ రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని కోరుతూ మండలంలో పాపాయిగూడెం, వెదుళ్ల చెరువు, పిండిప్రోలు, తిప్పారెడ్డిగూడెం హైదర్ సాయి పేట అజ్మీర తండా జల్లేపల్లి గోల్ తండా, మేడిదపల్లి, సుబ్లేడ్, హస్నాబాద్, కాకరవాయి గ్రామాలలో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కొమ్ము శ్రీను, మాట్లాడుతూ సిపిఎం పార్టీ కార్యకర్తలకు రాజకీయ సిద్ధాంత అవగాహన కల్పించడం కోసం ప్రజల్లో ఉద్యమాన్ని విస్తరించడం కోసం అవగాహన కల్పించే ఉద్దేశంతో రెండు రోజులపాటు మండల స్థాయి రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు ఈ యొక్క శిక్షణ తరగతుల్లో కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఆయన అన్నారు. రాజకీయ శిక్షణ తరగతుల్లో వర్తమాన రాజకీయాలను బోధించడం కోసం సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు, సరళీకర విధానాలు డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి షేక్ బషీరుద్దీన్, పార్టీ నిర్మాణం బుగ్గ పెట్టి సరళ, ఎర్ర శ్రీనివాస్, కొమ్ము శ్రీను బోధిస్తారు కావున కార్యకర్తలు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తుళ్లూరు నాగేశ్వరరావు, రేపాకుల వెంకన్న, వెగనాటి వెంకట్రావు, సొంటి వెంకటేశ్వర్లు, పులకాని వెంకట నరసయ్య, నాగటి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే పద్మావతి జన్మదిన వేడుకలు



**కోదాడ జూన్ 17 (నిఘా న్యూస్) :** అనంతగిరి మండల కేంద్రంలో ఎమ్మెల్యే పద్మావతి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని తెలంగాణ రాష్ట్రంలో ఇంకా ఉన్నతమైన శిఖరానికి ఎదగాలని ఆకాంక్షిస్తూ పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు కొండపల్లి వాసు ఎంపీపీ చుండూరి వెంకటేశ్వర్లు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బాబు నాయక్ గుర్రం వెంకటరెడ్డి అనంతగిరి మాజీ సర్పంచ్ వెన్నెపల్లి వెంకటేశ్వర్లు అనంతగిరి మాజీ ఎంపీటీసీ ఈదుల కృష్ణయ్య మండల ప్రధాన కార్యదర్శి జొన్నలగడ్డ కోటేశ్వరరావు యం.కోటేశ్వరరావు కిరణ్ రెడ్డి వీరబాబు గాదె వెంకన్న కంటూ వేణు తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ ఈద్గాలో బక్రీద్ వేడుకలు

- హాజరైన మంత్రి కొండ సురేఖ, ఎంపీ డాక్టర్ కడియం కావ్య





**వరంగల్ జూన్ 17 (నిఘా న్యూస్)**
వరంగల్ నగరంలో నీ ఖిలా వరంగల్ మండలం పరిధిలో ఖమ్మం రోడ్డు పెట్రోల్ బంక్ జంక్షన్ లో గల ఈద్గాలో ముస్లిం సోదరులు సోమవారం బక్రీద్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మత గురువులు మౌలానా నౌమాన్ రజాక్ బక్రీద్ విశిష్టత గురించి వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి కొండ సురేఖ హాజరయ్యారు. అనంతరం మంత్రి సురేఖ మాట్లాడుతూ ముస్లింలకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. ముస్లిం కుటుంబాలలో అందరికీ మంచి జరగాలని ఆ అల్లా ఆశీస్సులు వారి కుటుంబాలపై తెలంగాణ రాష్ట్ర ప్రజలపై అల్లా ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని వారు కోరారు. ఈద్గాలలో మసీదులలో అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ఎంపీ కడియం కావ్య ముస్లిం మత పెద్దలు మత గురువులు ఈద్గా కమిటీ సభ్యులు అధ్యక్షులు మహమ్మద్ జబ్బర్ ప్రధాన కార్యదర్శి చాంద్ పాషా సహాయ కార్యదర్శి మగ్దుమ్ అసరల్లి బేగు కోశాధికారి మోహిన్ సౌకాతలి ఇబ్రహీం షఫీ జాకీర్ మాసూక్ సర్వర్ సయ్యద్ ఇబ్రహీం ముస్లిం సోదరులు వేలాదిమంది హాజరై బక్రీద్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.

## భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న కలెక్టర్



**వరంగల్ జోన్ 17 (నిఘా న్యూస్)**
వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళి దేవస్థానాన్ని హనుమకొండ జిల్లా నూతన కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన పి. ప్రావిణ్య సోమవారం సందర్శించారు. ఆలయానికి విచ్చేసిన కలెక్టర్ ప్రావీణ్య కి ఆలయ ఈవో శేషు భారతి ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ భద్రకాళి శేషులు పూర్ణకుంభం, వేద స్వస్తి మంగళ వాద్యాలతో ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా గోశాలలో గోప్రదక్షిణ జరిపి అనంతరం వల్లభ గణపతిని దర్శించి ఆలయంలో అమ్మవారికి ప్రదక్షిణ చేసి తదుపరి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహింపజేశారు. పూజానంతరం కలెక్టర్ ప్రావీణ్యకి ఆలయ మహా మండపంలో ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ భద్రకాళి శేషు, వేద పండితులు ప్రదీప్ కుమార్ శర్మ, అర్చకులు సురేష్ శర్మలు మహదాశీర్వచనం జరిపి అమ్మవారి శేష వస్త్రములు బహుకరించి ప్రసాదములు అందజేశారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ తహశీల్దార్ విజయకుమార్ ఆర్ఐలు తదితరులు పాల్గొన్నారు.

## బలిజ సేన జిల్లా అధ్యక్షులుగా నీలాద్రి

- బలిజ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆర్కాట్ కృష్ణ ప్రసాద్



**తిరుపతి జూన్ 17(నిఘా న్యూస్)**
తిరుపతి జిల్లా బలిజ సేన జిల్లా అధ్యక్షులుగా చెరుకుల నీలాద్రిని నియమించడం జరిగిందని బలిజ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆర్కాట్ కృష్ణ ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా తిరుపతి జిల్లా బలిజ సేన అధ్యక్షులుగా ఎన్నికైన చెరుకుల నీలాద్రి మాట్లాడుతూ జిల్లాలోని బలిజల సమస్యలపై పోరాడుతానని, వారి ఆర్థిక సామాజిక తదితర విషయాలలో ముందుండి తన వంతుగా కృషి చేస్తానని తెలిపారు.అలాగే ఈ పదవిని అప్పగించిన బలిజ సంఘ నాయకులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

# సదాశివపేటలో ఘనంగా బక్రీద్ సంబురాలు



**సంగారెడ్డి జూన్ 17 (నిఘా న్యూస్)**
అల్లాను అత్యంత భక్తి శ్రద్ధలతో ఆరాధించడం వల్లే మానవుల్లో మానసిక ప్రశాంతత కలుగుతుందని ముస్లిం మత పెద్దలు అన్వర్ ఉస్సేన్ అన్నారు. సోమవారం బక్రీద్ పండుగ సందర్భంగా మత గురువులు మాజీద్ లల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మానవుల విశ్వాసానికి ప్రతీక బక్రీద్ పండుగ అని బక్రీద్ పండుగను పెద ధనిక అని తేడా లేకుండా జరుపుతారని తెలిపారు. ఈద్-ఉల్-అజాకు అవినాభావ సంబంధం ఉంది. ఖుర్బానీ, మూలం హజ్రత్ ఇబ్రహీం అలైహి సలామ్, అతను దేవుని గొప్ప ప్రవక్త. ఈ బక్రీద్ పండుగ ఆయన త్యాగానికి గుర్తుగా చెబుతారు. పేద, ధనిక అనే తారతమ్యం లేకుండా ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో పండుగను జరుపుకుంటారని చెప్పారు. బక్రీద్ ప్రకారం, రంజాన్ తర్వాత అత్యంత పవిత్రమైన ఆచారం. అల్లాకు అత్యంత ప్రియమైన భక్తుడు ఇబ్రహీం అలైహి సలాం అన్నారు. అతి భక్తికి మెచ్చి అల్లా ప్రత్యక్షమయ్యాడని చెప్పాడు. తన జీవితం భగవంతుని దర్శనానికి అతీతం కాదని భక్తుడు ఇబ్రహీం అలైహి సలాం అన్నారు. ఖుర్బానీ ద్వారా తన బంధువులకు గొర్రె మాంసాన్ని అందజేస్తారని చెప్పారు. ప్రజలంతా సోదర భావంతో మెలగాలని కోరారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ సోదరులు మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# సమాజానికి మార్గదర్శనం చేసేవాడే కవి



- తెలంగాణ సాహిత్య అకాడమీ తొలి అధ్యక్షుడు డాక్టర్ నందిని సిధారెడ్డి

**వలిగొండ జూన్ 17(నిఘా న్యూస్)**
తెలంగాణ ప్రాంతానికి ఉద్వేగ నిలయం మోత్కూర్ అని తెలంగాణ సాహిత్య అకాడమీ తొలి అధ్యక్షుడు డాక్టర్ నందిని సిధారెడ్డి అన్నారు. సోమవారం స్థానిక వై జె ఫంక్షన్ హాల్ లో మోత్కూరు ప్రజాభారతి సాహిత్య, సాంస్కృతిక, సామాజిక సేవా సంస్థ పూర్వ ప్రధాన కార్యదర్శి ,కవయిత్రి మర్రి జయశ్రీ రచించిన మమతల పందిరి ఆవిష్కరణ, అంకితోత్సవం ప్రజా భారతీ అధ్యక్షుడు, కవి దేవినేని అరవిందరాయుడు అధ్యక్షతన జరిగింది. సిధారెడ్డి మాట్లాడుతూ కవులు కళాకారులు గాయకులు ఉద్యమకారులకు నిలయంగా మోత్కూర్ ను చెప్పవచ్చని పేర్కొన్నారు. కళాకారులను ప్రోత్సహించే సంస్థ ప్రజా భారతి అని చెప్పారు. మోత్కూర్ కు తనకు పేగు బంధం సాహిత్య బంధం అని చెప్పారు. తెలుగు భాషను ముందు తరాల వారికి అందించేందుకు మంచి సంస్కృతితో నడపాలని తెలిపారు. సమాజానికి మార్గదర్శనం చేసేవాడే కవి అని వివరించారు. కవులతో సమాజానికి మేలు జరుగుతుందని అన్నారు. కవులు సమ సమాజంగా ముందుకు నడిపించేందుకు కృషి చేస్తున్నారని వివరించారు. మమతల పందిరి అందించిన మర్రి జయశ్రీ అభినందనీయురాలని కొనియాడారు ఫాదర్స్ డే మదర్స్ డే పేరుతో తల్లిదండ్రులను విడదీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు అమ్మ ఆది గురువు అయితే నాన్న కుటుంబాన్ని తీర్చిదిద్దే నిర్మాత అని వివరించారు. ప్రముఖ సినీ గేయ రచయిత అభినయ శ్రీనివాస్ మాట్లాడుతూ నాటి తెలంగాణ సాయుధ పోరాటం నుంచి నేటి మలిదశ తెలంగాణ ఉద్యమం వరకు అనేక ఉద్యమంలో మోత్కూరు ముందు నిలిచిందని అన్నారు. మమతల పందిరి సంకలనాన్ని ఆవిష్కరించి కవయిత్రి జయశ్రీ తల్లి మరియమ్మకు అంకితం ఇచ్చారు. జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు డాక్టర్ పోరెడ్డి రంగయ్య గ్రంథ సమీక్ష చేశారు. సభలో హైదరాబాద్ డిప్యూటీ కలెక్టర్ దామల రాంప్రసాద్ కులీ కుతుబ్షా పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ మీసాల సైదులు జిల్లా రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి బండారు జయశ్రీ విశ్రాంత ఉద్యోగుల సంఘం మోత్కూరు తాలూకా పూర్వ అధ్యక్షుడు మర్రి ఆనందం, కేరళ నాభి అకాడమీ అసిస్టెంట్ ప్రొఫెసర్ గోలి రామకృష్ణ అసిస్టెంట్ ఇంజనీర్ బండ్ల రవికుమార్ ప్రముఖ చిత్రకారుడు కురెళ్ళ శ్రీనివాస్ రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ డాక్టర్ జి లక్ష్మీ నర్సింహారెడ్డి వాకిటి రామిరెడ్డి అండెం వెంకట్ రెడ్డి డిప్యూటీ తహసిల్దార్ మేక శివకుమార్ ఓయూ జెఏసి నాయకుడు మర్రి అనిల్ కుమార్ ప్రజాభారతి గౌరవ అధ్యక్షుడు ఎస్ ఎన్ చారి,ప్రతినిధులు టి మనోహరా చారి, గుమ్మడి వెంకన్న, ఎం సోమయ్య, కే మహేందర్, బి హనుమంతు ,బి చంద్రశేఖర్, బి రాజు మనోహర్ రాంప్రసాద్ , కవయిత్రులు విజయలక్ష్మి, పండిట్ అరుణ, పోచం సుజాత తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోచం సుజాత సుజాత కుసుమాలను ఆవిష్కరించారు. అతిథులను ఘనంగా సన్మానించారు.

# కోరుట్లలో బక్రీద్ వేడుకలు

*బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన జువ్వాడి కృష్ణారావు*

**కోరుట్ల జూన్ 17 (నిఘా న్యూస్):** బక్రీద్ సందర్భంగా సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు.నియోజకవర్గ కేంద్రమైన కోరుట్ల పట్టణంలోని ఈద్గా వద్ద ముస్లిం సోదరుల ప్రత్యేక ప్రార్థనల అనంతరం ముస్లిం సోదరులను కలిసి పండగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం,పట్టణ కౌన్సిలర్లు సంఘ లింగం,ఎంబేరి నాగభూషణం,ఆడెపు మధు,నాయకులు ఎంబేరి సత్యనారాయణ, ఖయ్యూమ్ రిజ్వాన్,రియాజ్,ఏఆర్ అక్బర్, సైపుద్దీన్,పసుల కృష్ణ ప్రసాద్,బన్న రాజేష్,మేదరి లక్ష్మణ్,జాగిలం భాస్కర్,ముక్కెర రాజేష్,సదుల వెంకటస్వామి,ఎడ్ల రమేష్,చిట్యాల లక్ష్మీనారాయణ,చిట్యాల అశోక్,రసూల్ తదితరులు ఉన్నారు.



# కక్షపూరిత రాజకీయాలు చేయం

- తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు




**తిరుపతి జూన్ 17 (నిఘా న్యూస్) :** నగరంలోని 11వ డివిజన్ పరిధిలోని పెద్దకాపు లేవుట్ లో కల్వర్ట్ కమ్ సర్వీస్ రోడ్డు నిర్మాణంకు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు భూమి పూజ నిర్వహించారు. సోమవారం ఉదయం శ్రీనివాసం కాంప్లెక్స్ కు ఎదురుగా ఉన్న పెద్దకాపు లేవుట్ పరిధిలోని కల్వర్ట్ నిర్మాణం, 15 మీటర్ల సర్వీస్ రోడ్డు నిర్మాణం కోసం భూమి పూజ జరిగింది. పెద్దకాపు లేవుట్ సమస్యను టిడిపి 11వ డివిజన్ ఇన్చార్జ్ కంకణాల రజనీకాంత్ నాయుడు, ఈతమాకుల హేమంత్ కుమార్, బిజేపి రాష్ట్ర అధికారప్రతినిధి సామంచి శ్రీనివాస్, టిడిపి క్లస్టర్ ఇన్ చార్జ్ పులుగోరు మురళీలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. దీంతో పెద్దకాపు లేవుట్ ను తిరుమల బైపాస్ రోడ్డును కలిపే సర్వీస్ రోడ్డు ప్రాంతాన్ని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, మేయర్ డాక్టర్ శిరిషా, స్థానిక కార్పోరేటర్ ప్రవళికా రెడ్డి,ఎస్ ఈ మోహన్ లతో కలిసి పరిశీలించారు. అనంతరం మీడియాతో ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాస్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి ఓట్లేశారని మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి కక్ష కట్టి పెద్దకాపు లేవుట్ కు సర్వీస్ రోడ్డు వేయకుండా అడ్డుకున్నారని అన్నారు.కల్వర్ట్ లు పూర్తి చేయకుండా స్థానికులను, వ్యాపారవర్గాలను కరుణాకర్ రెడ్డి ఇబ్బందులకు గురి చేశారని ఆయన ఆరోపించారు. తన మాట వినని వారు, లంచం ఇవ్వని వాళ్ళపై కక్షతీర్చుకోవడం కరుణాకర్ రెడ్డి నైజం అని ఆయన విమర్శించారు. 22 ఏ లో పెద్దకాపు లేవుట్ ను చేర్చి ప్రజలను గత ప్రభుత్వం ఇబ్బందుల పాలుజేసిందని ఆయన చెప్పారు. పవన్ కళ్యాణ్, చంద్రబాబు నాయుడుల దృష్టికి 22ఏ సమస్య తీసుకెళ్ళి పెద్దకాపు లేవుట్ వాసుల సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కక్షపూరిత రాజకీయలు తిరుపతిలో ఇకపై చెల్లవని అభివృద్ధే ఎన్డీఏ అజెండా అని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎస్వీప్రసాద్, మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు నరసింహయాద్, మబ్బుదేవ నారాయణ రెడ్డి, జేబి శ్రీనివాస్, పొలకల మల్లిఖార్జున్, నవీన్ కుమార్ రెడ్డి, రాజా రెడ్డి, వూకా విజయ్ కుమార్, దొడ్డారెడ్డి రామకృష్ణా రెడ్డి, మాజీ కౌన్సిలర్ యాలమూరి శ్రీనివాసుల రెడ్డి, చినబాబు మహేష్ యాదవ్, భరణి యాదవ్, హేమంత్ కుమార్, సింగంశెట్టి సుబ్బరాయులు, గాలి పవన్ చౌదరి, మన్నె శ్రీనివాసులు, నెలవాయి మురళీ, సానె రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడా ప్రాంగణానికి సరిహద్దులు ఏర్పాటు చేయాలి



**ధర్మపురి జూన్ 17(నిఘా న్యూస్) :** నియోజకవర్గం లోని ధర్మారం మండల కేంద్రంలో ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 476లో మండల పరిషత్ కార్యాలయం ఎదుట కేటాయించిన క్రీడా స్థలానికి సర్వే చేయించి సరిహద్దులు ఏర్పాటు చేసి, చదును చేసి క్రీడాకారులకు అందజేయాలని కోరుతూ ఫ్రెండ్స్ యూత్ ధర్మారం ఆధ్వర్యంలో సోమవారం ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను ధర్మపురిలోని వారి క్యాంపు కార్యాలయంలో కలిసి వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంటనే స్పందించి పెద్దపెల్లి ఆర్డీవోతో క్రీడ స్థలం భూమిని సర్వే చేసి నివేదికను అందించాలని ఆదేశించారు.ఫ్రెండ్స్ యూత్ సభ్యులకు క్రీడా ప్రాంగణానికి అన్ని రకాల సదుపాయాలు కల్పించి,సరిహద్దులు ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు.

## కుట్టు మిషన్లు పంపిణీ చేసిన దామోదర ఫౌండేషన్



**ధర్మపురి జూన్ 17(నిఘా న్యూస్) :** నియోజకవర్గంలోని ఎండపల్లి మండలం అంబర్ పేట గ్రామానికి చెందిన మంజులకు కొలుముల దామోదర్ యాదవ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కుట్టు మిషన్ ను ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా కొలుముల దామోదర్ యాదవ్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు దామోదర్ యాదవ్ ను విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అభినందించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ ఇంఛార్జి వేల్పుల నాగరాజు, ఎలుక రాజు,గెల్లు శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## తాళం వేసిన ఇండ్లలో చోరీ



**ముస్తాబాద్ జూన్ 17(నిఘా న్యూస్)**
రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం చిప్పలపల్లి గ్రామంలో ఆదివారం అర్ధరాత్రి రెండు ఇండ్లలో దొంగలు పడ్డారు. గాడిచర్ల సురేశ్,గాడిచర్ల నర్సవ్వ ఇండ్లకు తాళాలు వేసి ఊరికి వెల్లారు.ఇదే అధునుగా దొంగలు తాళాలు పగులగొట్టి ఇంట్లోకి చొరబడి నరేశ్ ఇంట్లో చెవి కమ్మలు రెండు జతలు,బంగారం గుండ్లు,వెండి పట్టగొలుసులు,వెండి బ్రాస్ లెట్, అపహరించారు.అలాగే గాడిచర్ల నర్సవ్వ ఇంట్లో లక్ష 85 వేల నగదుతో పాటు వెండి అభరణాలు ఎత్తికెల్లినట్లు బాధితుల ఫిర్యాదుతో కేసు నమేదు చేసుకోని దర్యాప్తు చేపడతామని పోలీసులు తెలిపారు. వేగవంతంగా దర్యాప్తు చేపట్టి దొంగలను పట్టుకుని బాధిత కుటుంబాలను ఆదుకోవాలని స్థానికులు పోలీసులను కోరారు.

## మంత్రి పొంగులేటికి సిపిఐ నేతల వినతి



**అబ్దుల్లాపూర్‌మెట్, జూన్ 17(నిఘా న్యూస్):** రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మెట్ మండలం కుంట్లూరు గ్రామ రెవిన్యూ పరిధిలోని సర్వే నెం. 215 నుండి 224లోని భూదాన్ భూములో నిరుపేదలు వేసుకున్న గుడిసెలను పోలీసులు, రెవిన్యూ అధికారులు తొలగించే ప్రయత్నాలను ఆపి పేదలకు పట్టాలు ఇవ్వాలని కోరుతూ సోమవారం రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడా వెంకటరెడ్డి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఈటి నరసింహ, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవీంద్ర చారి, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల యాదిరెడ్డి, సిపిఐ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు సమ్మిడి శేఖర్ రెడ్డి వినతి పత్రం అందజేశారు.




- ప్రైవేట్ పాఠశాల పేర్లలో గ్లోబల్, టెక్నో ఇంటర్నేషనల్ అని చేర్చి మోసం
- లక్ష నుండి రెండున్నర లక్షల వరకు ఫీజుల వసూళ్లు
- అనుమతులు లేకున్నా ముందుగానే అడ్మిషన్లు
- పర్మిషన్లు ఒక పేరుతో నడిచేది మరో పేరుతో
- చర్యలు తీసుకునేందుకు వెనుకాడుతున్న విద్యాశాఖ

# ఇంటర్నేషనల్ పేరుతో.. ప్రైవేట్ పాఠశాలల దోపిడీ

**అంబర్‌పేట్, జూన్ 17(నిఘా న్యూస్):** అంబర్ పేట మండల పరిధిలో ఇంటర్నేషనల్ స్కూళ్ల పేరుతో కొంతమంది యజమాన్యాలు విద్యార్థుల తల్లిదండ్రులను దోచుకుంటున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. మండలంలోని కొన్ని ప్రైవేట్ పాఠశాలలను యజమాన్యాలు ఇంటర్నేషనల్ గ్లోబల్, టెక్నో ఇలా అందమైన పేర్లను పెట్టి విద్యార్థుల తల్లిదండ్రుల వద్ద లక్షల్లో ఫీజులు వసూలు చేస్తున్నట్లు విమర్శలు వస్తున్నాయి. ఇంటర్నేషనల్ స్కూళ్లు పెడితే ఢిల్లీ స్థాయిలో, సీబీఎస్ఈ స్కూళ్లు పెడితే చెన్నై నుంచి అనుమతి తీసుకోవాల్సి వస్తుంది. కానీ కొంతమంది యజమాన్యాలు జిల్లా స్థాయిలో అనుమతి తీసుకుని నిబంధనలు విధంగా అంబర్ పేట్ మండలంలో ఇంటర్నేషనల్ స్కూళ్లను నడుపుతూ విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడుకుంటున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ప్రధానంగా గోల్నాక జిందా తిలస్మాత్ సమీపంలోని కేమ్ బ్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్, అలీకేఫ్ లోని యూనీసన్ ఇంటర్నేషనల్ స్కూళ్లకు ఢిల్లీ స్థాయిలో అనుమతి లేకున్నప్పటికీ నిబంధనల విరుద్ధంగా ఇంటర్నేషనల్ స్కూళ్ల పేరుతో పాఠశాలలను నడుపుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. అలీ కేఫ్ లోని యూనీసన్ ఇంటర్నేషనల్ స్కూలుకు 7 తరగతి వరకు అనుమతి ఉండి పదవ తరగతి వరకు కొనసాగుతున్నట్లు, అలాగే సదరు యజమాన్యం అనుమతి లేకుండా బాపు నగర్ లో మరో బ్రాంచ్ ని నడుపుతున్నట్లు విమర్శలు వస్తున్నాయి. ఈ పాఠశాలలో యూకేజీ చదువుకు రూ. లక్షన్నర ఫీజు వసూలు చేస్తూ, యూనిఫామ్స్, బుక్స్, ఇతర ఖర్చులు కలుపుకొంటే రూ. 2 లక్షల వరకు పేరెంట్స్ కు కుచ్చుటోపి పెడుతున్నట్లు తెలిసింది. ఈ పాఠశాలల యాజమాన్యాలు ఎలాంటి పర్మిషన్లు లేకుండానే భారీ బిల్డింగ్, కలర్ ఫుల్ బ్రోచర్లతో ఫుల్ పబ్లిసిటీ చేసుకొని పేరెంట్స్ ను బురిడీ కొట్టి స్తున్నారు. స్కూల్ మేనేజ్ మెంట్ల పబ్లిసిటీ మాయలో పడిన తల్లిదండ్రులు, వాటికి విద్యాశాఖ నుంచి అనుమతులున్నాయా, లేదా అని చూడకుండానే వారి పిల్లలను జాయిన్ చేస్తున్నారు. మండలంలో ఈ ఏడాది ప్రారంభమైనవి, రెండు మూడేళ్లుగా నడుస్తున్నవి కలుపుకొని దాదాపు 10 ప్రైవేట్ పాఠశాలలకు పూర్తి స్థాయి పర్మిషన్లు లేవని తెలుస్తోంది. అలాంటి ప్రైవేట్ స్కూళ్లను కట్టడి చేయాల్సిన హైదరాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారులు పట్టనట్టు వ్యవహరిస్తున్నారన్న విమర్శలున్నాయి. కార్పొరేట్ యాజమాన్యాల ఒత్తిళ్లు, రాజకీయ పలుకుబడి ఉండడంతో అధికారులు మామూళ్లు తీసుకొని చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నట్లు విమర్శలు వస్తున్నాయి. అదేవిధంగా అంబర్ పేట మండలంలో చిన్న, పెద్దవి కలిపి దాదాపు 100కు పైగా ప్రైవేట్ పాఠశాలలున్నాయి. వీటిలో పదికి పైగా కార్పొరేట్ మేనేజ్ మెంట్ల ఆధ్వర్యంలో నడిచే స్కూళ్లున్నాయి. కొన్ని స్కూళ్లయితే ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా మూడు నాలుగు చోట్ల బ్రాంచ్ లు ఓపెన్ చేసి మరీ విద్యను వ్యాపారంగా మార్చేశాయి.పాత స్కూళ్ల ను యజమాన్యాలు కొనుగోలు చేసి, వాటికి కొత్త పేర్లు పెట్టి నడిపిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఏ పేరుతో పర్మిషన్ ఉందో, ఆ పేరుతోనే పాఠశాలను నడిపించాల్సి ఉండగా ఆ రూల్స్ ను ఇక్కడ యజమాన్యాలు లైట్ తీసుకుంటున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ప్రతిఏటా ఫీజులు 20 శాతం నుంచి 30 శాతం వరకు పెంచుకుంటూ పోవడం ఒక ఎత్తయితే, విద్యార్థులకు అవసరమయ్యే బుక్స్, పెన్స్, బెల్ట్, సాక్స్లు, యూనిఫామ్, ఇలా అన్నీ స్కూళ్లలోనే అంటగడుతున్నారు. నిబంధనలకు విరుద్ధంగా పాఠశాల ఆవరణలోనే యాజమాన్యం తమ సిబ్బందితోనే షాప్ ఏర్పాటు చేయించి కొందరు ఇవన్నీ అమ్ముతుండగా, మరికొందరు ప్రత్యేకంగా కొన్ని షాపులతో ఒప్పందం చేసుకొని వాటిలోనే తీసుకోవాలని పేరెంట్స్ కు హుకుం జారీ చేస్తున్నారు. సెకండ్ క్లాస్ స్టూడెంట్ కు మూడు వేలు, ఫిఫ్త్ క్లాస్ కు అయితే రూ.9 వేలు కేవలం బుక్స్ కే ఖర్చు చేయాల్సి వస్తోంది. టెన్త్ క్లాస్ కు రూ.15 వేల వరకు పై ఖర్చులు తప్పడం లేదు. ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాల దోపిడీ బహిరంగంగా జరుగుతున్న విద్యాశాఖ అధికారులు మాత్రం మౌనంగానే ఉంటున్నారు. తమకు ఫిర్యాదులు వస్తే చర్యలు తీసుకుంటామని మాత్రమే చెబుతున్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం, హైదరాబాద్ జిల్లా కలెక్టర్, విద్యాశాఖ ఉన్నతాధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని పలువురు సామాజిక కార్యకర్తలు విజ్ఞప్తి చేశారు.

# లక్షలు వృధా.. లక్ష్యానికి చెదలు

- అసంపూర్తిగా పలు శాఖల భవనాలు
- ఇబ్బందుల నడుమ సిబ్బంది విధులు

**ఎటపాక జూన్ 17 (నిఘా న్యూస్):** కొందరు అధికారుల తీరు చాలా విచిత్రంగా ఉంటుంది. ఆయా శాఖలకు చెందిన భవన నిర్మాణాలు ఏళ్ల తరబడి అసంపూర్తిగా నిలిచి పోయినా వాటిని పట్టించుకునే నాథుడే లేడు. నిధులు వెచ్చించి వాటిని పూర్తి చేసి తద్వారా అద్దె డబ్బులు సర్కార్ ఖజానాకు మిగుల్చు దామన్న కనీసం ఆలోచన కూడా చేయలేక పోతున్నారు. ఇరుకు గదుల్లో అంగన్వాడి కేంద్రాలు సచివాలయాల సిబ్బంది ఇబ్బందుల నడుమ విధులు నిర్వహించాల్సిన దుస్థితి ఎటపాక మండలంలో దాపురించింది. ఆయా శాఖల్లో పనిచేస్తున్న సిబ్బందికి తిప్పలు తప్పడం లేదు. గత వైకాపా ప్రభుత్వ హయాంలో రూ.లక్షల నిధులు మంజూరయ్యాయి. ఇందులో కొన్ని సెంటర్లు పూర్తవ్వగా మరికొన్ని సంవత్సరాల నుంచి ఇంకా కొన్ని అసంపూర్తిగానే నిలిచిపోయి ఉన్నాయి. మండలంలోని పినపల్లి, గుండాల, చంద్రపాలెం, తొగ్గూడెం, మరి కొన్ని పంచాయితీలో కూడా అంగన్వాడి బిల్డింగులు,సచివాలయాల నిర్మాణాలు కూడా ఆయా పంచాయతీలలో అసంపూర్తిగానే నిలిచిపోయి ఉన్నాయి. వీటి కోసం లక్షలు వెచ్చించినా వాటిని ఉపయోగించడంలో ప్రభుత్వ అధికారులు పట్టించు కోకపోవడం కాంట్రాక్టర్లకు బిల్లులు అవ్వకపోవడం వలన లక్ష్యానికి తూట్లు పొడిచినట్లు అనిపిస్తోందని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు. ప్రస్తుత ప్రభుత్వం ఈ అసంపూర్తి భవనాలను పూర్తి చేస్తుందా అలానే వదిలివేస్తుందా అనేది వేచి చూడాల్సిందే.



## నేటితో ముగియనున్న అవిశ్వాస తీర్మాన గడువు

- అవిశ్వాస తీర్మానంపై ఉసెత్తని నేతలు
- కోర్టు మెట్లెక్కనున్న పంచాయతీ

**మేడ్చల్ జూన్ 17 (నిఘా న్యూస్):** మేడ్చల్ మున్సిపల్ చైర్మన్ దీపిక నరసింహారెడ్డి పై పెట్టాల్సిన అవిశ్వాస తీర్మానంగడువు నేటితో ముగియనుంది. అవిశ్వాస తీర్మానంపై 16 మంది కౌన్సిలర్లు సంతకాలు చేసి జిల్లా కలెక్టర్ కు అవిశ్వాస తీర్మాన కాఫీ ఇచ్చి నేటితో 30 రోజులు గడుస్తున్నాయి. కలెక్టర్ కు అవిశ్వాస తీర్మానం కాపీ ఇచ్చిన అనంతరం 30 రోజుల వరకు గడువుంటుంది. ఈ 30 రోజుల లోపట అవిశ్వాస తీర్మానానికి తేదీలను ఖరారు చేసి అవిశ్వాస తీర్మాన కార్యక్రమాన్ని నిర్వహించవలసి ఉంటుంది.కలెక్టర్ కు అవిశ్వాస తీర్మానం కాపీ ఇచ్చి నేటితో 30 రోజులు గడవడంతో అవిశ్వాస తీర్మానం నిర్వహణపై కలెక్టర్ నుండి ఎలాంటి ఉత్తర్వులు రాకపోవడంతో అవిశ్వాసం లేనట్లేనని తెలుస్తుంది. మేడ్చల్ మున్సిపల్ చైర్ పర్సన్ మర్రి దీపికా డ్డికి వ్యతిరేకంగా 16 మంది కౌన్సిలర్లు సంతకాలు చేసి గత నెల 16న కలెక్టర్ కు అవిశ్వాస తీర్మానం కాఫీ అందజేశారు. కలెక్టర్ సైతం 16 మంది కౌన్సిలర్ల సంతకాల వెరిఫికేషన్ కోసం తీర్మాన కాపీని మేడ్చల్ మున్సిపల్ కార్యాలయానికి పంపించారు. కౌన్సిలర్ సంతకాలు ఓకే అంటూ మున్సిపల్ కార్యాలయం నుండి తిరిగి కలెక్టరేట్ చేరుతుంది. ఇక అవిశ్వాస తీర్మానానికి ముహూర్తం చూసుకోవడమే ఆలస్యమంటూ కలెక్టర్ ఉత్తర్వుల కోసం 16 మంది కౌన్సిలర్లు ఎదురు చూశారు.




**అడ్డుపడ్డ అగ్ర నేతలు**

**అవిశ్వాస తీర్మానం కోసం ముహూర్తం సైతం ఖరారు**

చేసుకొని కలెక్టర్ ఉత్తర్ల కోసం ఎదురు చూస్తున్న 16 మంది కౌన్సిలర్ల ఆశలపై కాంగ్రెస్ కు చెందిన ఇద్దరు అగ్రనేతలు అడ్డుపడడంతో కౌన్సిలర్ల ఆశలపై నీళ్లు జల్లినట్లు అయింది. మున్సిపల్ చైర్ పర్సన్ మర్రి దీపికా నరసింహారెడ్డి తీరు నచ్చక ఆమెపై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెడితే కాంగ్రెస్ కు చెందిన అగ్ర నేతలే అడ్డుపడడంతో 16 మంది కౌన్సిలర్లు షాక్ కు గురయ్యారు. 16 మంది కౌన్సిలర్లలో 13 మంది కౌన్సిలర్లు మున్సిపల్ చైర్ పర్సన్ మర్రి దీపికా రెడ్డి తీరు నచ్చక బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లోకి వస్తే కాంగ్రెస్ లో సైతం వారికి చుక్కెదురైందని విమర్శలు వినిపిస్తున్నాయి. అవిశ్వాసానికి పార్టీ సీనియర్లు సహకరించక పోవడంతో భవిష్యత్తు కార్యచరణ ఏంటి అంటూ 16 మంది కౌన్సిలర్లు ఆలోచనలో పడ్డారు.

**కోర్టు మెట్లు ఎక్కనున్న పంచాయితీ**

మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అవిశ్వాసానికి సహకరించక పోవడంతో చివరి అస్త్రంగా కోర్టును ఆశ్రయించాలని 16 మంది కౌన్సిలర్ యోచిస్తున్నట్లు తెలిసింది. అవిశ్వాస తీర్మానానికి కావాల్సిన బలం కాంగ్రెస్ పార్టీకి ఉన్నప్పటికీ పార్టీకి చెందిన ఇద్దరు అగ్ర నాయకులు అడ్డుపడడంతో విధిలేక కోర్టు ద్వారా నైనా అవిశ్వాస తీర్మానాన్ని పెట్టించేలా కోర్టును ఆశ్రయించాలని సదరు కౌన్సిలర్లు అనుకుంటున్నట్లు తెలిసింది.

## మానవాళికి గొప్ప సందేశాన్నిచ్చిన బక్రీద్

**రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి**

**వనపర్తి జూన్ 17(నిఘా న్యూస్):** బక్రీద్ పండగ త్యాగానికి ప్రతీక అని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి అన్నారు. జీవితంలో ఎదురయ్యే సమస్యలకు భయపడకుండా, దేవుడిపై విశ్వాసంతో సన్మార్గంలో జీవనం సాగించాలని బక్రీద్ పండుగ మానవాళికి గొప్ప సందేశాన్ని ఇస్తుందన్నారు. బక్రీద్ సందర్భంగా వనపర్తి జిల్లా కేంద్రంలోని ఈద్గాలో ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన అనంతరం చిన్నారెడ్డి, జడ్పీ చైర్మన్ లోక్ నాథ్ రెడ్డి వారికి శుభాకాంక్షలు తెలిపారు. ప్రవక్తల అచంచలమైన త్యాగ నిరతికి బక్రీద్ పండుగ అద్దం పడుతుందన్నారు. జీవితంలో ఎదురయ్యే సమస్యలకు భయపడకుండా, దేవుడిపై విశ్వాసంతో సన్మార్గంలో జీవనం సాగించాలని, బక్రీద్ పండుగ మానవాళికి గొప్ప సందేశాన్ని ఇస్తుందన్నారు. తమకు ఉన్న దాంట్లో నుంచే ఇతరులకు పంచిపెట్టడాన్ని మించిన దాతృత్వం మరొకటి లేదన్న స్ఫూర్తిని చాటిచెపుతోందని చిన్నారెడ్డి అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ పుట్టపాకుల మహేష్, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణ, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## వరంగల్‌లో 70 కోతుల పట్టివేత



**వరంగల్ జూన్ 17 (నిఘా న్యూస్):** 40వ డివిజన్‌లో విపరీతంగా కోతులు ఇండ్లలోకి చొరబడి ఇంటిలోని వస్తువులన్నీ చిందర వందర చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నందున ప్రజల ఫిర్యాదు మేరకు 70 కోతులను పట్టుక వెళ్లడం జరుగుతుందని 40 డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి అన్నారు. సోమవారం మహానగర పాలక సంస్థ ఆధ్వర్యంలో కోతులు పట్టుకు వెళ్లే సిబ్బంది 70 కోతులను బోనులో బంధించడం జరిగిందని ఇంకా వందలాది కోతులు డివిజన్ లో సంచరిస్తున్నాయని ఆయన అన్నారు. చిన్నపిల్లలను ఒంటరిగా ఎటు వెళ్ళనీయకూడదని పిల్లలకు తోడుగా పెద్దలు వెళ్లాలని ఆయన ప్రజలను కోరారు. కార్యక్రమంలో జవాన్ ప్రశాంత్ తదితరులు ఉన్నారు.

## చట్టాలు తెలియని పోలీసులను సస్పెండ్ చేయాలి

- మెదక్ అల్లర్లు పోలీసుల వైఫల్యమే
- ఓ వర్గం కొమ్ము ఖాయడం దురదృష్ట కరం
- బిజెపి ఎంపి రఘునందన్ రావు




**సంగారెడ్డి జూన్ 17(నిఘా న్యూస్)**

మెదక్ పట్టణంలో అల్లర్లకు పూర్తిగా పోలిస్ అధికారుల నిర్లక్ష్యమే కారణం మని బిజెపి ఎంపి రఘు నందన్ రావు అన్నారు.సోమవారం మెదక్ ఘటనపై మాట్లాడారు. 2001 లో భారత ప్రభుత్వం జంతువులను వదించ కూడదని జీవో విడుదల చేసిందన్నారు. అన్ని రాష్ట్రాల చీఫ్ సెక్రటరీలకు ఆదేశాలు జారీ చేసింది. మెదక్ ఎస్పి, సిఐ లకు గో వధ చట్టాలు నియమాలు తెలియక పోవడం దురదృష్టకరం. ఏ రాజకీయ పార్టీ కొమ్ము కాయకూడదని తెలిపారు. అడ్డ దిద్ధంగా కేసులు పెట్టీ ప్రజలను ఇబ్బందులకు గురి చేయడం మంచిది కాదని అన్నారు. చట్టం తెలిసిన వకిల్ గా చెప్పు చున్న తప్పు చేసిన వారిని వదిలి గోవులను రక్షించండి అంటే కేసులు పెట్టడం సరికాదని అన్నారు. తప్పుడు కేసులు నమోదు చేసిన పోలీసు కోర్టు మెట్లు ఎక్కిస్తమని తెలిపారు. అధికార దుర్వినియోగం చేస్తున్న అధికారులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. లా అండ్ ఆర్డర్ మెయింటెన్ చేయడంలో మెదక్ పూర్తిగా వైఫల్యం చెందారని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమం రక్షణ కోసం బిజెపి పోరాడుతూనే ఉందని అన్నారు.

## జాతరలో ఆరేళ్ల బాలికపై అత్యాచారం చేసిన మానవ మృగం అరెస్ట్





**పాడేరు జూన్ 17 (నిఘా న్యూస్) :** అల్లూరి జిల్లా పాడేరు మండలంలోని జరిగిన మోదకొండమ్మ జాతరలో ఈ నెల 11వ తేదీ అర్ధరాత్రి రెండు గంటల సమయంలో నిద్రిస్తున్న ఆరేళ్ల పాపని ఎత్తుకెళ్లి అత్యాచారం ఘటనకు సంబంధించిన మానవ మృగాన్ని పాడేరు పోలీసులు సోమవారం అరెస్ట్ చేశారు.అతడిని ఏఎస్పీ ధీరజ్ మీడియా ముందు హాజరు పరిచారు. సీసీ ఫుటేజ్ ఆధారంగా నిందితుని పట్టుకున్నట్లు వెల్లడించారు.నిందితుడి పై ఫోక్సో కేసు నమోదు అయిందని కఠిన శిక్ష పడుతుందని ఏఎస్పీ తెలిపారు.

## చివరి శ్వాస వరకు తెలుగుదేశంతోనే ఉంటాను

- వ్యవసాయ శాఖ

మంత్రి కింజారపు అచ్చన్నాయుడు



**శ్రీకాకుళం జూన్ 17 (నిఘా న్యూస్):** వెనుకబడిన వర్గాలకు చెందిన తనకు ఇన్నాళ్ళ పాటు రాష్ట్ర అధ్యక్షునిగా పని చేయుటకు అవకాశం కల్పించిన తెలుగుదేశం పార్టీ అధినేత,ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు జీవితాంతం రుణ పడి ఉంటానని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చన్నాయుడు అన్నారు.164 స్థానాల్లో ఎన్డీయే కూటమి అభ్యర్థులు విజయకేతనం ఎగరవేసేలా పార్టీ శ్రేణులు అహర్నిశలు పడ్డ కృషిలో తానూ పాలు పంచుకున్నానని గుర్తు చేసుకున్నారు.కష్ట కాలంలో కూడా పార్టీ కార్యకర్తలు మనో ధైర్యంగా ముందుండి నడిపించారని అన్నారు.పార్టీ బలోపేతం చేసే క్రమంలో ఎవరికైనా ఇబ్బంది కలిగించి ఉంటే క్షమించాలని కోరారు.నా జీవితాంతం తెలుగుదేశం పార్టీకి,చంద్రబాబు నాయుడుకు రుణ పడి ఉంటా,నా తుది శ్వాస విడిచే వరకూ టిడిపికే జీవితం అంకితం చేస్తానని అన్నారు.నిరంకుశత్వం,అరాచక,రౌడీ రాజకీయాల నుంచి ఏపి భవిష్యత్తును,రాష్ట్ర ప్రజలను కాపాడుతున్న చంద్రబాబు నాయుడుకు,పార్టీ నేతలకు ధన్య వాదాలు తెలిపారు.భవిష్యత్తులో ఇదే స్ఫూర్తితో కలిసికట్టుగా మనమంతా ముందుకు సాగుదామని అన్నారు.రాష్ట్ర అభివృద్ధి కోసం కలిసి పని చేద్దామని పిలుపునిచ్చారు.నాపై నమ్మకంతో కోట్లాది మంది రైతులకు సేవ చేసే అవకాశం కల్పిస్తూ అప్పగించిన వ్యవసాయ శాఖ విజవంతంగా నిర్వహించి,దేశంలో మంచి పేరు తీసుకొస్తానని అచ్చెన్నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు.టిడిపి రాష్ట్ర అధ్యక్షులుగా నియమితులైన పల్లా శ్రీనివాసరావుకు అబినందనలు తెలిపారు.